VISALAANDREA VIJAYAWADA—Phone No. 376

విశాలాంధ్ర

రిజిష్టర్డు నెం. 6097. 4 పేజీలు : ఒక అణా

సంపుట 2 ★ విజయవాడ : బుధవారం 24 ఫిబ్రవరి ; 1954 ★ సంచిక 338

రెడ్‌ఆర్మీ దినోత్సవ సందర్భంలో పోలియట్ రక్షణ మంత్రి హెచ్చరిక

లండన్, ఫిబ్రవరి 23

"ఎవరైనా మాపై యుద్ధానికి తలబడితే శత్రువును నాశనం చేయడానికి సోవియట్ సైన్యాలు సిద్ధంగా వున్నాయి" సోవియట్ రక్షణమంత్రి నేడు రెడ్ ఆర్మీ దినోత్సవ సందర్భంలో అన్నాడని మాస్కో రేడియో ప్రకటించింది. "ఎవరైనా బురద జల్లడానికి మరిపోతే, వాటిని చల్లారేవిధాన మా సేనలకు తెలుసు" అని కూడా ఆయన అన్నాడు.

పదోన్నతి సభ్యుడు శ్రీ బిరేన్‌దత్ అరెస్టు

[illegible] ఎన్నికయిన కమ్యూనిస్టు సభ్యుడు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22

[illegible] సభ్యుడు శ్రీ బిరేన్ దత్ నేడు ఫిబ్రవరి 21వ తేదీన అరెస్టుచేయబడ్డారని [illegible] జిల్లా మేజిస్ట్రేటు నుండి వచ్చిన టెలిగ్రామ్ నేడు ప్రజాసభలో స్పీకర్ చదివి వినిపించారు.

దత్ ప్రస్తుతం అగర్తలా సెంట్రల్ జైల్లో డిటైన్ చేయబడి ఉన్నట్లు ఆ టెలిగ్రామ్‌లో ఉంది. "ద్వేష్య చర్యలకు" జవాబిచ్చినందుకు దత్ అరెస్టుచేయబడినట్లు ఆ టెలిగ్రామ్‌లో పేర్కొనబడింది.

'వయోజన వోటుహక్కు అపహరణకు ఆంధ్రప్రభుత్వప్రయత్నం'

జిల్లాబోర్డు సవరణ బిల్లుపై ఆంధ్రశాసనసభలో ప్రతిపక్షసభ్యులతీవ్రవిమర్శ

త్యాగాలుచేసి సాధించుకొన్న హక్కులను ప్రజలు కాపాడుకొని తీరుతారని హెచ్చరిక

[విశాలాంధ్ర విలేఖరి]

కర్నూలు, ఫిబ్రవరి 22

జిల్లాబోర్డుల ఎన్నికలను వాయిదావేసి ప్రజల వయోజన వోటు హక్కును ప్రభుత్వం అపహరించ దలుచుకుంటే ప్రజలు అట్టి ప్రయత్నాలను ఎన్నటికీ సాగనీయరని, వాటిని ప్రతిఘటించి తీరుతారని నేడు ఆంధ్ర శాసనసభలో పలువురు సభ్యులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

నేటి మధ్యాహ్నం ఆంధ్ర శాసనసభ తిరిగి సమావేశం అయినపుడు శ్రీ తిమ్మారెడ్డిగారు ప్రతిపాదించిన జిల్లా బోర్డుల సవరణ బిల్లుపై సాధారణ చర్చ కొనసాగింది. శ్రీ మోటూరు హనుమంతరావుగారు చర్చను ప్రారంభించారు. (వారి పూర్తిపాఠం నిన్నటి సంచికలోనే యిచ్చాం సం) తరువాత శ్రీ శ్రీ కృష్ణ (కమ్యూనిస్టు) యిలా మాట్లాడారు.

జిల్లాబోర్డు ఎన్నికలను సంవత్సరం పాటు వాయిదావేస్తూ యీ బిల్లును ప్రతిపాదిస్తున్న మంత్రి తిమ్మారెడ్డిగారు గోదావరి శాసనసభలో అనేక సందర్భాల్లో అనేక విషయాల మీద మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, నిరంకుశత్వం మొదలైన సమస్యలపై దీర్ఘోపన్యాసాలు గంభీరంగా చేశారు. అఖండ రాష్ట్రంలో నిరంకుశపాలనకు ఉదాహరణలు వారు కొన్ని యితర జిల్లాలనుగూడా పేర్కొన్నారు. మన దేశంలోని ప్రజాస్వామ్యాన్ని పొగుడుతూ మాట్లాడారు. మన దేశంలో పాలకవర్గం యొక్క ప్రజాస్వామ్యం కోసం కోట్లు బయటబడుతోంది. రాష్ట్రపరిపాలనలోనుండి గ్రామపరిపాలన వరకూ తీసుకుపోవాలి.

ఎన్నికలంటే బెదురు

అనేకవిషయాల్లో కాంగ్రెసు మనం అనేక సంవత్సరాలనుండి పోరాడి త్యాగాలతో సాధించిన హక్కులను, త్యాగాలనుసాంప్రదాయాలనూ 1947 అధికారంలోకి వచ్చినతర్వాత నిడనాడివాటికి పెడముఖంపెట్టి, క్రమంగా ఎలాతిరోగమిస్తోందో తనవిషయంలోనూ అలానే చేస్తోంది. స్థానిక స్వపరిపాలన కావాలనీ, స్థానిక సంస్థల హక్కులు విస్తృతం కావాలనీ మన జాతీయోద్యమంలో పాల్గొన్న అన్ని పార్టీలవారూ పోరాడారు. కొన్ని హక్కులు సాధించాం. అలాంటిస్థానిక స్వపరిపాలన సూత్రాన్నే రద్దుచేసి వాటి హక్కుల్ని నాశనానికి సంకుచిత పర్చటమేగాక నేడు వాటిని రద్దు పర్చటమే చేస్తున్నారు. ఎన్నికలన్నా వయోజన వోటింగన్నా అధికారంలో వున్న వర్గాలకు బెదురుజాస్తి అయింది. వాటిని తిలోదకాలిస్తున్నారు. జనరల్ ఎన్నికల్లో అసెంబ్లీకీ, దుష్పరిపాలన కూ బాధ్యులైన మంత్రుల్నీ, ప్రజలు శాసన సభ్యుల్నీ వోడించారు. పంచాయితీ ఎన్నికల్లో లోకడలభక్తులుగా వున్నవారు 10 కి 5 గురికి 10 మందికి మించి ఎన్నికల్లో తిరిగి నిల్చలేదు. జీతంన్నిటినీ జూచి భయపడ్డ ప్రభుత్వం అనేక వక్రమార్గాలను అవలంబిస్తోంది.

ఉదాహరణకు తిరువాన్కూరు - కొచ్చిన్ కేసు తీసుకోండి. అక్కడ రాజ్యాంగ చట్టం ప్రకారం ఎన్నికలో బడ్డ శాసనసభ వుంది. ఆ శాసనసభలో అధికసంఖ్యాకులు మంత్రి వర్గంపై విశ్వాస రాహిత్య తీర్మానంపెట్టి వారి దుష్పరిపాలనను నిరసన తెల్పారు. ఏమి జరిగి దికో! మనకేరారని విశ్వాసంలేదని ప్రకటించబడ్డ మంత్రులు సూత్రం మంత్రి వర్గంలోనే వుండిపోయారు. విశ్వాస రాహిత్య తీర్మానం పెట్టిన శాసనసభ మాత్రం రద్దయింది. ఇదే కాంగ్రెసు ప్రజాస్వామ్యానికి నమూనా!

అదేవిధంగా పంచాయితీబోర్డులలో ప్రతిపక్షాలు సెగ్గాయితే కారణంతో ఈ రోడ్లు రహదార్ల సౌకర్యాలను కృషి చేయాలంటే పంచాయితీలు పూనుకుంటే బిక్షల్లుగాని పైఅధికార్ల అనుమతి రాదు. జిల్లాబోర్డులు పూనుకోవాలంటేఅవి అన్నులుపాలై పాతబాకీలే కంట్రాక్టర్లకు కట్టలేకుండా వున్నాయి. హైవేస్ డిపార్టుమెంటు పడిగితే మాకుకట్టే గ్రాంటులు పాతరోడ్ల మరమ్మతులకే చాలటంలేదు. కొత్తరోడ్లకు డబ్బెక్కడి దంటూ వీటిని తమ్మరించేమార్గం ప్రజ లెన్నుకున్న సంస్థల్ని రద్దుపరచటంగాదు. వాటికి వయోజన వోటింగులోఎన్నికలు జరిపి సంస్కరించటం దుర్వినియోగానికి బాధ్యులైనవారి స్థానంలో ప్రజల విశ్వాసంపొందిన వారిని పరిపాలనలోకి తేవటం.

సమయానికి సవాళ్ళేమైనవి ?

అనేకసార్లు ఈ శాసనసభా సమావేశంలో రాజీనామాచేసి ఎన్నికలు జరిపించాలని సవాళ్ళు ప్రతిసవాళ్లు జరిగాయి. అలాంటి కారణంకూడా అవకాశం వచ్చిందికదా? ఎందుకు ఎన్నికలు జరిపి ప్రజలముందుకురారు? రద్దు చేసే నిర్ణయాని కెందుకు వస్తున్నారు?

రాష్ట్రంలో మెజారిటీ జిల్లాబోర్డులలో మా పార్టీ మాత్రమే అధికారానికివస్తుందని మేము చెప్పడంలేదు.

(మిగతా 4 వ పేజీలో)

ప్రభుత్వాన్ని బలపరిస్తేనే పనులు జరుగుతాయట!

ఆంధ్ర శాసనసభలో ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి సరికొత్త సూత్రం

[విశాలాంధ్ర విలేఖరి]

కర్నూలు, ఫిబ్రవరి 22

నేడు ఆంధ్రశాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఉపముఖ్యమంత్రి సంజీవ రెడ్డిగారు "ప్రభుత్వాన్ని బలపరచి పనులు చేయించుకునేవారు మాత్రమే విచక్షణ, విజ్ఞానం గలవారు" అనే సరికొత్త సూత్రం ఒకటి చేశారు.

నేడు ఆంధ్ర శాసనసభ సమావేశమైనపుడు మొదటి కార్యక్రమం ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు సభ్యులు ప్రజలకు సంబంధించిన అనేక సమస్యలపై ప్రశ్నలు వేశారు.

శ్రీ ఖండవల్లి కృష్ణారావుగారు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ ముఖ్యమంత్రి ప్రకాశంగారు 9 (ఏ) కింద పనిచేసే గుమాస్తాలను, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్ష ప్యాసయిన వారిని ఎంతమందిని అక్టోబరు 1వ తేదీలోగిండీ తెలియ చేయడం కాల నిలుబడదనీ ప్రజాక్షేమంద్రష్ట్యా మంచిది కాదని చెప్పారు.

తరువాత శ్రీ టి. లక్ష్మీనారాయణ రెడ్డిగారు త్రిపతి కులహా సంఘంలో కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు, లోక్ పార్టీలను మాత్రమే తీసుకుని, యితర పార్టీలవారిని తీసుకోక పోవడానికి కారణం యేమిటి అన్న ప్రశ్నకు ఉపముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు యిలా జవాబిచ్చారు.

"ప్రభుత్వాన్ని ఎవరు ఏర్పరచగల్గారో వారికే సంఘంలోకి తీసుకున్నాడు. అది న్యాయం ధర్మం!"

పిల్లలమర్రి: ఆనాడు సంఘంలో ఉన్న పార్టీలన్నీ యీనాడు ప్రభుత్వంలో లేవుగదా?

సంజీవరెడ్డి: కాలాను రోజుల ఆలస్యంగానైనా తిమ్మారెడ్డిగారు మంత్రి వర్గంలో వున్నారు. అనాటికింకా ఆయన కె. యల్. పి డిప్యూటీలీడరే.

అనంతపురం సబ్‌జైళ్ళలో మరణాలు

శ్రీ టి. లక్ష్మీనారాయణ రెడ్డిగారి ప్రశ్నకు సమాధానంగా, న్యాయశాఖ మంత్రిగారు 1952 లో అనంతపురం సబ్‌జైలులో ఒకరు, 53 లో ఉరవకొండ సబ్‌జైల్లో ఒకరు, తాడిపత్రి సబ్‌జైల్లో ఒకరు చనిపోయారన్నారు.

తమ్మిన పోతిరాజు: సబ్‌జైల్లో ఖైదీలను కొట్టి హింసించడం పరిపాటిగా వుందనీ, అందువలన సబ్‌జైల్లో ఖైదీలను కొట్టడాన్ని నిషేధించుతారా?

న్యాయశాఖా మంత్రి జవాబు చెబుతూ, 'అక్రమచర్య'లేమి జరిగినా నిరోధిస్తామన్నారు. ప్రత్యేక అభ్యర్థనలు వస్తే అక్రమాలను పరిశీలించి విచారిస్తామన్నారు.

శ్రీ యం. వీరభద్రంగారి ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రజారోగ్యశాఖా మంత్రి సుబ్బయ్యగారు విశాఖపట్టణం మెంటల్ ఆసుపత్రిలో విద్యుత్‌గా నివసించగోరే రోగులసంఖ్యను యింత అని నిర్ణయించుకుని ఎలాంటి ఆర్డరూ లేదన్నారు.

యం వీరభద్రంగారి మరోప్రశ్నకు జవాబుచెబుతూ విద్యామంత్రి పట్టాభి రామారావుగారు యిలా అన్నారు:

విశాఖ లా కాలేజి లైబ్రరీ అభివృద్ధిని 1950 - 51 లో ఏర్పాటు చేశారు.

1951 - 53 లో ఆ సంస్థకు. 19659—14—1 ఐ సంవత్సరంలో 52 - 53 లో ప్రభుత్వ గ్రాంటు యివ్వబడలేదు.

లైబ్రరీ కోసం వున్న భవనంలో 8 గదులు కార్యదర్శికి నెలకు రు. 80/- లకు అద్దెకు యివ్వబడింది.

ప్రశ్న: లైబ్రరీ ఎన్ని గదుల్లో వున్నది?

జవాబు: తెలియదు.

ప్రశ్న: మొత్తం భవనానికి అద్దె యెంత?

జవాబు: తెలియదు. ప్రత్యేక ప్రశ్న వస్తే సమాచారం తెప్పిస్తాను.

ఖండవల్లి కృష్ణారావుగారి ప్రశ్నకు జవాబు చెబుతూ రాష్ట్రప్రభుత్వోద్యోగులు అంతర్జిల్లా ట్రాన్సఫర్ గావడానికి వీలులేదని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ యస్. కాశిరెడ్డిగారు అడిగిన ప్రశ్నకు జవాబుగా ఉపముఖ్యమంత్రి గారు నిమ్మకొండ - మరిచేడుల మధ్య రోడ్డుకు గుండ్లకమ్మపై చిట్టా యేర్పాటునకు ఈ జనవరిలో ప్రభుత్వానికి అభ్యర్థనవచ్చిందనీ అన్ని అభ్యర్థనలతోపాటు అలోచిస్తామని అన్నారు.

శ్రీ యల్లసుందరాచార్లు గారి ప్రశ్నకు సమాధానంగా రవిశ్యాయంత్రి గారు నెల్లూరుజిల్లాలో పి. డబ్ల్యు. డి. చెక్కులు మరమ్మతుకు 60 వేలు, మైనర్ ఇరిగేషను స్కీములకు ఒకలక్షా 20 వేల కాక్షన్ చేయబడిందన్నారు.

యం. వీరభద్రంగారి ప్రశ్నకు జవాబుగా సహకార శాఖా మంత్రి సంజీవయ్యగారు విశాఖపట్టణం మోటూరు టౌన్షిప్పు సహకార సంఘం మేనేజర్ అస్వస్థత లేదంటున్న, అస్వస్థయిన (ఇంజనీరింగ్ పట్టభద్రుడు) వారిని నియమించాలని దీప్యూటీ రిజిస్ట్రార్ గారు వ్రాశారని అన్నారు.

52-53 సహకార్యాలయ వైద్య సంఘం ఆడిట్ ఫీజు కింద రూ. [illegible] అంతకుముందు ప్రశ్నోత్తరాలు [illegible] ముగిసింది.

ఆంధ్ర శాసన సభనుండి ప్రతిపక్షసభ్యుల వాకౌట్

అభిశంసన తీర్మానాన్ని స్పీకరు త్రోసిపుచ్చి నందుకు నిరసనగా

[విశాలాంధ్ర విలేఖరి]

కర్నూలు, ఫిబ్రవరి 23

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు ప్రతిపాదించిన అభిశంసన తీర్మానాన్ని స్పీకరు త్రోసిపుచ్చినందుకు నిరసనగా ప్రతిపక్ష సభ్యులందరూ శాసన సభనుంచి వాకౌట్ చేశారు. ప్రశ్నోత్తరసమయానంతరం ఈ అభిశంసన తీర్మానం చర్చకు రాగా దాన్ని స్పీకరు త్రోసిపుచ్చారు. ప్రతిపక్షానికిగల ఈ హక్కును నిరాకరించినందువల్ల తాము వాకౌట్‌ద్వారా అసమ్మతి తెల్పుతున్నామని ప్రతిపక్షనాయకుడు శ్రీ నాగిరెడ్డిగారు ప్రకటించి సభనుంచి నిర్గమించారు. ఆయన వెంట ప్రతిపక్ష సభ్యులంతా బైటికి వచ్చారు.

విజయవాడ చైర్మన్ రిట్ పిటీషను

హైకోర్టుచే త్రోసివేత

మద్రాసు, ఫిబ్రవరి 22

తనపై తేబడిన అవిశ్వాస తీర్మానాన్ని చర్చించే విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేయించవలసిందిగా కోరుతూ విజయవాడ మున్సిపల్ చైర్మన్ చలపతిరావుగారు నేటి పూర్వం హైకోర్టులో ఒక రిట్ పిటీషను దాఖలుచేశారు. శ్రీ టి. వి. చలపతిరావుగారి తరపున యం. కె. నంబియార్‌గారు వాదించారు. జస్టిస్ కృష్ణయ్యర్ రిట్ పిటీషనను త్రోసిపుచ్చారు. (పి. టి)

హైద్రాబాద్ అసెంబ్లీలో ప్రతిపక్షం వాకౌట్

రాజప్రముఖ్ వ్యవస్థకు నిరసనగా

హైద్రాబాద్, ఫిబ్రవరి 22

హైద్రాబాద్ రాజప్రముఖ్ సైదాం నవాబు నేడు బడ్జెటు సమావేశంలో ప్రారంభోపన్యాసం చేయడానికి శాసన సభాధ్యక్ష స్థానంలోకి రాగానే నిరసన సూచకంగా ప్రతిపక్షసభ్యులు వాకౌట్ చేశారు.

సైదాం నవాబును తొలగించి హైద్రాబాదును భాషాప్రయుక్తంగా విభజించాలనే ప్రజా వాంఛను కాంగ్రెసు ప్రభుత్వం తృణీకరించి, అందరూ ఏవగించుకుంటున్న రాజప్రముఖ వ్యవస్థను అట్టి పెట్టినందుకు నిరసన తెలుపడానికి వాకౌట్ చేస్తామని పీపుల్స్ డెమొక్రాటిక్ ఫ్రంట్ నాయకుడు శ్రీ వి. డి. దేశపాండే పత్రికల వారితో చెప్పారు.

ప్రతిపక్షంలోని స్వతంత్రులు, పీపుల్స్ డెమొక్రాటిక్ ఫ్రంట్ సభ్యులు యునైటెడ్ పీపుల్స్ పార్టీ సభ్యులు, వాకౌట్‌లో పాల్గొన్నారు. ఇద్దరు స్వతంత్రులు మాత్రం పాల్గొనలేదు.

"నవాబుగారి 'సైదాం నవాబును రాజ ప్రముఖ పదవిలో వుంచినందుకు' రాజప్రముఖ వ్యవస్థను నిరసన తెల్పడానికే తమ పార్టీ వాకౌట్ చేసి దని యునైటెడ్ పీపుల్స్ పార్టీ నాయకుడు శ్రీ జి. రామారావు తెలిపారు.

రాజప్రముఖ ప్రారంభోపన్యాసం ముగియగానే శాసనసభకుండి నిమ్మకుమిచిన అనంతరం ప్రతిపక్ష సభ్యులు శాసన సభాస్థానాలు స్వీకరించారు.

రాయలసీమ కళాశాలలపై ఈనెలాఖరున నిర్ణయం

కర్నూలు, ఫిబ్రవరి 23

ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఇంకా 8 కళాశాలలు రాయలసీమలో వున్నాయని, వీటిని ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అనుబంధిస్తే, లేదా ఈ కళాశాలకు నిర్వహణ జరుగుతుందని విద్యామంత్రి పట్టాభి రామారావుగారు నేడు ఆంధ్రశాసన సభ ప్రశ్నోత్తరసమయంలో ప్రకటించారు. (వి. వి.)

పత్రికా విలేఖరుల గోష్ఠిలో పాక్ ప్రధాని మహమ్మదాలీ అధికార ప్రకటన

కరాచీ, ఫిబ్రవరి 22

తమ ప్రభుత్వం అమెరికా ప్రభుత్వం నుండి సైనిక సహాయాన్ని కోరిందని నేటిసాయంత్రం పాక్ ప్రధాని పత్రికా విలేఖరులగోష్ఠిలో ప్రకటించాడు "అమెరికా పరస్పర రక్షణ చట్టానికి" లోబడే రాయితీసహాయాన్ని కోరామనికూడా పాకిస్తాన్ ప్రధాని తెలియజేశాడు.

నిన్నటి తమ ప్రభుత్వం ఈ సహాయాన్ని కోరిందనీ, ఇంకా అమెరికా నుండి జవాబురాలేదని పాక్ ప్రధాని మహమ్మదాలీ తెలియజేశాడు.

మహమ్మదాలీ ఇంకా ఈ క్రింది విషయాలను తెలియజేశాడు.

"టర్కీ - పాకిస్తాన్‌ల మధ్యనున్న దేశాలు ఈ రెండు దేశాలు చేసుకొన్న ఒడంబడికలలాంటి ఒడంబడికలను క్రమంగా చేసుకోవచ్చు. రెండేసి దేశాలతోనే కాని అనేక దేశాలతోనే కాని చివరకు అని ఒడంబడిక చేసుకోవచ్చు"

"అమెరికాను సహాయంకోరినందుకు ఏదైనా దేశం అసమ్మతి తెలియజేసిందా?"

"లేదు."

"అమెరికా నష్టము చేసే ఆయుధాలు పొందడం అని కొన్ని పత్రికలు ప్రకటించాయి. ఇది నిజమేనా?"

"కాదు. ఇలా అనడం హాస్యాస్పదమైన విషయం."

కొన్ని ప్రశ్నలకు మౌనం

వైశ్రాయ్, సోవియటులతో కూడా ఇలాంటి ఒడంబడికలనే చేసుకొంటారా? అని ప్రశ్నించగా మహమ్మదాలీ సమాధానం చెప్పకుండా నవ్వేశాడు.

భారతదేశంతో యుద్ధంసంభవించితే పాకిస్థాన్‌కు టర్కీ సహాయంగా వస్తుందా? అని ప్రశ్నించగా "భారతదేశంతో యుద్ధంవచ్చే ప్రసక్తి లేదని" మహమ్మదాలీ అన్నాడు.

ఆగ్నేయ ఆసియా దేశాలతో కూడా టర్కీ - పాక్ సంధిలాంటి వాటిని చేసుకొంటారా అని ప్రశ్నించగా, ప్రస్తుతం అలాంటి పథకం లేదనీ అవసరమైతే అందుకు తమ కభ్యంతరం లేదనీ పాక్ ప్రధాని అన్నాడు.

టర్కీ, అమెరికాలతో ఒడంబడికల వల్ల పాక్ - అరబ్ దేశాల సంబంధాలు చెడిపోతాయా అని ప్రశ్నించగా లేదని జవాబిచ్చాడు.

విలేఖరు అడిగిన వివిధ ప్రశ్నలకు మహమ్మదాలీ ఈ విధంగా జవాబు చెప్పాడు.

"ఇరాన్ కు సంబంధించినంతవరకు ఈజిప్టు పత్రికలు విమర్శించడానికి కారణం ఏమిటి?"

"సరిగా మనుష్యుల్ని అర్థంచేసుకోకపోవడంవల్ల అలా ప్రకటనలు జరిగాయని నాయొక్క అభిప్రాయం. మా ప్రభుత్వం ఆ దురభిప్రాయాన్ని రద్దుచేయాలని ప్రయత్నించింది. పాకిస్తాన్ లోని ఈజిప్టు రాయబారి పాకిస్తాన్ విదేశాంగ మంత్రిని కలుసుకున్నాడు. అయితే ఆసమావేశంలో ఏమిజరిగిందో నాకు ఇంకా తెలియదు."

"అమెరికా ఆయుధాలను తూర్పు దిక్కున పాకిస్తాన్‌కు సమానంగా పంచుతారా?"

"సమానంగా పంచడం అనేదే మనుష్యులు పాకిస్తాన్ యొక్క జాతీయ భద్రతకు ప్రమాదకారి, స్వాతంత్ర్య భద్రతకు నష్టకరమని తీసుకోవాలి."

"టర్కీ - పాకిస్తాన్‌ల రాజకీయంగా సహకరించుకుంటున్నారు గనుక, ఇజ్రాయిల్‌ను టర్కీ గుర్తించడం తప్పనిసరి అవుతుందని మీరు భావిస్తారా!"

"నేనే నలా భావించలేదు. టర్కీ స్వతంత్రదేశం. టర్కీ స్వయంనిర్ణయాలలో నేను జోక్యం కలుగజేసుకోలేను. మా సహకార విషయంలో ఏ పద్ధతులను అవలంబించాలో ఇంకా ఆలోచిస్తున్నాం." (పాకిస్తాన్ ఇజ్రాయిల్‌ను గుర్తించలేదు.)

ఖండనలు

మధ్యప్రాచ్యంలో ఒక కూటమిని ఏర్పరచడంలో విఫలమయినందువల్లనే అమెరికా ఈ ఒడంబడికలను ప్రోత్సహించిందని తెలియజేయడం ఇది నిజం కాదని పాకిస్తాన్ ప్రధాని అన్నాడు.

టర్కీతో ఒడంబడిక చేసుకోవలసిందని మొదట ప్రోత్సహించినది బ్రిటనే అన్న వార్తను కూడా మహమ్మదాలీ ఖండించాడు.

టర్కీ, ఈజిప్టు, ఇరాక్‌లకు సూచనలూ, ఏప్రిల్‌లోనూ రాయబారులను పంపుతానని పాక్ ప్రధాని తెలియజేశాడు. ఇస్వాడాలోలో పంపూర్ రాయబారి హోదాతో గౌతమబంధాలు లేవు.

ఇరాన్‌లో పలేగార ఇరాక్ మంత్రి శాసనలేఖనల నుళ క్రిక్కిరిసివుంది. ఇంతేగాక అమెరికా సమాచారశాఖ ఉద్యోగికూడా హాజరయ్యాడు.

అమెరికా సైనికసహాయాన్ని కోరడానికి కారణాలను వివరిస్తూ ఐ. రా. సు. ప్రణాళిక నమోదుచేసి పాకిస్తాన్ ప్రవర్తించుకున్న దని మహమ్మదాలీ అన్నాడు. ఆయన ఇంకా ఈ క్రింది కారణాలను వివరించాడు.

పాకిస్తాన్ రక్షణబలాన్ని పెంపొందించుకోవాలి. ఆర్థిక సౌష్టవతను వృద్ధి జేయాలి. తద్వారా శాంతి భద్రతలను పెంపొందించ గోరుతున్నాం.

చేపుడేగిన సహాయం మా రక్షణకే ఐ. రా. సు. సమిష్టి రక్షణవిధానంలో పాల్గొనేందుకు మాదాపేము ఈ సహాయాన్ని కోరుతున్నాం.

పాకిస్తాన్ శాంతిరాజ్యకాంక్షి. ఎవరి పైనా మాకు దురాక్రమణ వుద్దేశ లేదు. శాంతి కామక దేశాలన్నితోనే స్నేహ సంబంధాలు నెలకొల్పుకోవాలని మా ఆశయం.

పాకిస్తాన్ భౌగోళికస్థితి దృష్టించి ప్రాక్పశ్చిమ దేశాలకు కీలకంగా వుంది. అందుచే ప్రాంతంలో శాంతి భద్రతలను పాకిస్తాన్ సహకారం పడగలను.

సైనికసహాయం పంపవలసిందిగా అమెరికాకు పాకిస్తాన్ అభ్యర్థన

పత్రికా విలేఖరుల గోష్ఠిలో పాక్ ప్రధాని మహమ్మదాలీ అధికార ప్రకటన

కరాచీ, ఫిబ్రవరి 22

తమ ప్రభుత్వం అమెరికా ప్రభుత్వం నుండి సైనిక సహాయాన్ని కోరిందని నేటిసాయంత్రం పాక్ ప్రధాని పత్రికా విలేఖరులగోష్ఠిలో ప్రకటించాడు "అమెరికా పరస్పర రక్షణ చట్టానికి" లోబడే రాయితీసహాయాన్ని కోరామనికూడా పాకిస్తాన్ ప్రధాని తెలియజేశాడు.

నిన్నటి తమ ప్రభుత్వం ఈ సహాయాన్ని కోరిందనీ, ఇంకా అమెరికా నుండి జవాబురాలేదని పాక్ ప్రధాని మహమ్మదాలీ తెలియజేశాడు.

మహమ్మదాలీ ఇంకా ఈ క్రింది విషయాలను తెలియజేశాడు.

"టర్కీ - పాకిస్తాన్‌ల మధ్యనున్న దేశాలు ఈ రెండు దేశాలు చేసుకొన్న ఒడంబడికలలాంటి ఒడంబడికలను క్రమంగా చేసుకోవచ్చు. రెండేసి దేశాలతోనే కాని అనేక దేశాలతోనే కాని చివరకు అని ఒడంబడిక చేసుకోవచ్చు"

కొన్ని ప్రశ్నలకు మౌనం

వైశ్రాయ్, సోవియటులతో కూడా ఇలాంటి ఒడంబడికలనే చేసుకొంటారా? అని ప్రశ్నించగా మహమ్మదాలీ సమాధానం చెప్పకుండా నవ్వేశాడు.

భారతదేశంతో యుద్ధంసంభవించితే పాకిస్థాన్‌కు టర్కీ సహాయంగా వస్తుందా? అని ప్రశ్నించగా "భారతదేశంతో యుద్ధంవచ్చే ప్రసక్తి లేదని" మహమ్మదాలీ అన్నాడు.

ఆగ్నేయ ఆసియా దేశాలతో కూడా టర్కీ - పాక్ సంధిలాంటి వాటిని చేసుకొంటారా అని ప్రశ్నించగా, ప్రస్తుతం అలాంటి పథకం లేదనీ అవసరమైతే అందుకు తమ కభ్యంతరం లేదనీ పాక్ ప్రధాని అన్నాడు.

టర్కీ, అమెరికాలతో ఒడంబడికల వల్ల పాక్ - అరబ్ దేశాల సంబంధాలు చెడిపోతాయా అని ప్రశ్నించగా లేదని జవాబిచ్చాడు.

విలేఖరు అడిగిన వివిధ ప్రశ్నలకు మహమ్మదాలీ ఈ విధంగా జవాబు చెప్పాడు.

"ఇరాన్ కు సంబంధించినంతవరకు ఈజిప్టు పత్రికలు విమర్శించడానికి కారణం ఏమిటి?"

"సరిగా మనుష్యుల్ని అర్థంచేసుకోకపోవడంవల్ల అలా ప్రకటనలు జరిగాయని నాయొక్క అభిప్రాయం. మా ప్రభుత్వం ఆ దురభిప్రాయాన్ని రద్దుచేయాలని ప్రయత్నించింది. పాకిస్తాన్‌లోని ఈజిప్టు రాయబారి పాకిస్తాన్ విదేశాంగ మంత్రిని కలుసుకున్నాడు. అయితే ఆసమావేశంలో ఏమిజరిగిందో నాకు ఇంకా తెలియదు."

"అమెరికా ఆయుధాలను తూర్పు దిక్కున పాకిస్తాన్‌కు సమానంగా పంచుతారా?"

"సమానంగా పంచడం అనేదే మనుష్యులు పాకిస్తాన్ యొక్క జాతీయ భద్రతకు ప్రమాదకారి, స్వాతంత్ర్య భద్రతకు నష్టకరమని తీసుకోవాలి."

"టర్కీ - పాకిస్తాన్‌ల రాజకీయంగా సహకరించుకుంటున్నారు గనుక, ఇజ్రాయిల్‌ను టర్కీ గుర్తించడం తప్పనిసరి అవుతుందని మీరు భావిస్తారా!"

"నేనే నలా భావించలేదు. టర్కీ స్వతంత్రదేశం. టర్కీ స్వయంనిర్ణయాలలో నేను జోక్యం కలుగజేసుకోలేను. మా సహకార విషయంలో ఏ పద్ధతులను అవలంబించాలో ఇంకా ఆలోచిస్తున్నాం." (పాకిస్తాన్ ఇజ్రాయిల్‌ను గుర్తించలేదు.)

ఖండనలు

మధ్యప్రాచ్యంలో ఒక కూటమిని ఏర్పరచడంలో విఫలమయినందువల్లనే అమెరికా ఈ ఒడంబడికలను ప్రోత్సహించిందని తెలియజేయడం ఇది నిజం కాదని పాకిస్తాన్ ప్రధాని అన్నాడు.

టర్కీతో ఒడంబడిక చేసుకోవలసిందని మొదట ప్రోత్సహించినది బ్రిటనే అన్న వార్తను కూడా మహమ్మదాలీ ఖండించాడు.

టర్కీ, ఈజిప్టు, ఇరాక్‌లకు సూచనలూ, ఏప్రిల్‌లోనూ రాయబారులను పంపుతానని పాక్ ప్రధాని తెలియజేశాడు. ఇస్వాడాలోలో పంపూర్ రాయబారి హోదాతో గౌతమబంధాలు లేవు.

ఇరాన్‌లో పలేగార ఇరాక్ మంత్రి శాసనలేఖనల నుళ క్రిక్కిరిసివుంది. ఇంతేగాక అమెరికా సమాచారశాఖ ఉద్యోగికూడా హాజరయ్యాడు.

అమెరికా సైనికసహాయాన్ని కోరడానికి కారణాలను వివరిస్తూ ఐ. రా. సు. ప్రణాళిక నమోదుచేసి పాకిస్తాన్ ప్రవర్తించుకున్న దని మహమ్మదాలీ అన్నాడు. ఆయన ఇంకా ఈ క్రింది కారణాలను వివరించాడు.

పాకిస్తాన్ రక్షణబలాన్ని పెంపొందించుకోవాలి. ఆర్థిక సౌష్టవతను వృద్ధి జేయాలి. తద్వారా శాంతి భద్రతలను పెంపొందించ గోరుతున్నాం.

చేపుడేగిన సహాయం మా రక్షణకే ఐ. రా. సు. సమిష్టి రక్షణవిధానంలో పాల్గొనేందుకు మాదాపేము ఈ సహాయాన్ని కోరుతున్నాం.

పాకిస్తాన్ శాంతిరాజ్యకాంక్షి. ఎవరి పైనా మాకు దురాక్రమణ వుద్దేశ లేదు. శాంతి కామక దేశాలన్నితోనే స్నేహ సంబంధాలు నెలకొల్పుకోవాలని మా ఆశయం.

పాకిస్తాన్ భౌగోళికస్థితి దృష్టించి ప్రాక్పశ్చిమ దేశాలకు కీలకంగా వుంది. అందుచే ప్రాంతంలో శాంతి భద్రతలను పాకిస్తాన్ సహకారం పడగలను.

నెహ్రూను కలుసుకొనే ఆశ లేదట

ఇదివరలో ఆశించినట్లు భారత ప్రధాని నెహ్రూను మార్చి నెలలో కలుసుకొనే ఆశలేదని పాక్ ప్రధాని తెలియజేశారు. ఉభయులూ ఆంగ్లరించినపుడే అలాంటి సమావేశం సాధ్యపడుతుందని మహమ్మదాలీ అన్నాడు.

కాశ్మీర్ సమస్యను గురించి లోలోపలే చర్చించుకోగా అని అడగగా చర్చనీయాంశాలలో అది లేదుగానీ, అవసరమైతే చర్చించ వచ్చునని ఆయన అన్నాడు.

కానీవరలో పంపిన మూడు లేఖలకు నెహ్రూ సమాధానం పంపలేదనీ, కాని మరొక లేఖను పంపుతున్నానని మహమ్మదాలీ తెలియజేశారు.

కాశ్మీర్ సమస్యపై పార్లమెంటులో ఇటీవల నెహ్రూ చేసిన ప్రకటనపై తానీ లేఖను పంపుతున్నానని కూడా మహమ్మదాలీ తెలియజేశాడు.

భారత దేశంలో సంలీనం కావాలని కాశ్మీర్ రాజ్యాంగ నిర్ణయసభ చేసిన తీర్మానాన్ని తమ మంత్రివర్గం ఇంకా చర్చించలేదని పాక్ ప్రధాని చెప్పాడు.

అడ్మిరల్ నిమిట్జ్ రాబోయే మాసంలో వచ్చిన వార్త తమకు తెలియదని పాక్ ప్రధాని అన్నాడు. అయితే తమకీ వార్త ఎలా తెలిసిందో చ

1954 ఫిబ్రవరి 24 బుధవారం
విజయ సంవత్సరం
మాఘ బహుళ
పట్టి వ. 10-9
విశాఖ తె. 4-39

విశాలాంధ్ర

24-2-54 బుధవారం

జిల్లా బోర్డుల భవిష్యత్తు

ఆంధ్ర ప్రభుత్వం ఈయేడు మార్చి 31 వ తేదీలోగా జిల్లా బోర్డులకు కొత్త ఎన్నికలు జరపవలసియుండగా, మరో ఏడాది వరకు స్పెషల్ ఆఫీసర్ల పరిపాలనను పొడిగించాలని నిశ్చయించుకొంది. ఇందుకై శాసన సభలో సవరణబిల్లు ప్రవేశపెట్టబడింది.

జిల్లాబోర్డులకు వయోజన నోటింగు పద్ధతిపై ఎన్నికలు జరిపితే తమకు మెజారిటీ రాదనే భయంతోనే ఆంధ్ర మంత్రులు యీ నియంతృత్వ చర్యకు పూనుకున్నారు.

ఇందుకు బిల్లులో చూపబడిన కారణాలు ఏవిధంగా చూచినా సమర్థనీయంకావు.

మొదటికారణం, యింత తక్కువ వ్యవధిలో ఎన్నికలకు ఏర్పాట్లు చేయడం సాధ్యంకాదట. సరిగ్గా ఈ కారణంతోనే రాజాజీమంత్రివర్గం 1952 నవంబరులో ఎన్నికలను వాయిదా వేయాలని నిశ్చయించినప్పుడు ఈ తిమ్మారెడ్డిగారే జనరల్ ఎన్నికల్లో ప్రకటింపబడ్డ వోటర్ల జాబితాలో మార్పు లంతగా వుండవనీ, కొద్దిరోజులవ్యవధిలో ఏర్పాట్లుచేయవచ్చుననీ వాదించారు. తెన్నేటి విశ్వనాథంగారు తాను పదిహేనురోజుల్లో ఎన్నికలు జరపగలనని బల్లగుద్ది చెప్పారు. ఆ మంత్రులే యీరోజున వ్యవధిచాలదనే నెపంతో స్పెషల్ ఆఫీసర్ల నిరంకుశపాలనను మరో ఏడాదివరకు పొడిగిస్తామంటున్నారు. మాట నిలకడలేని వీరి వాదనలకు ఎంత విలువ యివ్వాలో ప్రజలకు తెలుసు.

రెండవ కారణం, ప్రస్తుతమున్న జిల్లాబోర్డులకు ఆర్థిక సాష్టవం లేనందున గ్రామీణ ప్రజల అభివృద్ధికి ఎట్టి సహాయం చేయలేకపోతున్నాయట! అందుచేత వాటిని రద్దు చేయడానికి నిశ్చయించుకొన్నారట! "తాడు చాలకపోతే నూతిని పూడ్చ"మన్న సామెత యీ సందర్భంలో జ్ఞప్తికి వస్తుంది. ఈ ఆర్థిక లోపం జిల్లాబోర్డులకే గాక రాష్ట్రానికి కూడా ఉందనే విషయం ఆంధ్ర మంత్రులకు తెలియదా? అంతమాత్రంచేత రాష్ట్ర పరిపాలనకే రద్దుకోస్తామని వారు వాదిస్తున్నారా?

జిల్లాబోర్డులు నిర్వహించే బాధ్యతలను తాలూకా బోర్డులూ, గ్రామ పంచాయితీలూ నిర్వహిస్తాయనీ, ఇట్టి వికేంద్రీకరణవల్ల ప్రజలకులాభం చేకూరుతుందనీ మరో వాదన తేబడుతూంది. స్థానిక స్వపరిపాలనా సంస్థలకు యిప్పుడున్న పరిమితాధికారాలను మరింత సంకుచితపరచి, తమ చేతుల్లోనే ఎక్కువ అధికారాలను కేంద్రీకరింపజేసుకోడానికి యిదొక కుట్రతప్ప వేరుగాదు. ఈ విధమైన "వికేంద్రీకరణ" వల్ల స్థానిక స్వపరిపాలనా సంస్థలకు ఆర్థికసాష్టవ మేర్పడుతుందనడం కలలోని వార్త. పైపెచ్చు పరిస్థితి మంత అధ్వాన్నంగా తయారవుతుంది.

ఆంధ్ర శాసనసభలో అయిదారుగురి వోట్లమీద ఆధారపడే ఆంధ్ర మంత్రివర్గం దినదిన గండంగా కాలంగడపవలసిన పరిస్థితుల్లో, స్థానిక స్వపరిపాలనా సంస్థలపై తమ కబంధహస్తాలను చాచుతోంది. ఈ నియంతృత్వ విధానాన్ని ఆంధ్ర శాసనసభ్యులంతా ప్రతిఘటిస్తారని, ప్రభుత్వ సవరణను ఓడించి ప్రజాభిప్రాయానికి విజయం చేకూర్చుతారని ఆశిస్తున్నాం.

చిటగాంగ్‌లో కార్మిక నాయకుల అరెస్టు

చిటగాంగ్, ఫిబ్రవరి 22

రాజకీయ కార్యకర్తల నిరసనపై నేటి ఉదయం దాడిచేసి పనిచుడి స్థానిక కార్మికనాయకులను ప్రజాభద్రత చట్టంక్రింద మూడునెలల్ ప్రభుత్వం నిర్బంధించింది.

అరెస్టయినవారిలో ఆరవిందత్తా అనే ఆసామి కూడావుంది. వీరంతా కమ్యూనిస్టు పార్టీ సభ్యులు గనుక వీరికి జామీను ఇవ్వనని మేజిస్ట్రేట్ అన్నాడు.

విద్యార్థినిపై పాకిస్తాన్ ప్రభుత్వ బహిష్కారాజ్ఞ

కరాచీ, ఫిబ్రవరి 22

భోపాల్ నుండి వచ్చిన విద్యార్థినిని 24 గంటలలోగా పాకిస్తాన్ నువిడిచిపెట్టవలసిందని పాకిస్తాన్ ప్రభుత్వం నేడు ఆజ్ఞాపించింది.

శ్రీమతి అలియాఅస్కారీ అనే ఈమె గత రాత్రి ఒక బహిరంగ సభలో ఉపన్యసించుతూ పాక్ - టర్కీ ఒడంబడికను ఖండించింది.

గత డిసెంబర్‌లో జరిగిన అఖిల పాకిస్తాన్ విద్యార్థి సమావేశానికి ఈమె హాజరయింది.

కాశ్మీర్ రాజ్యాంగసభ నిర్ణయాలు-1

భారతదేశంతో జమ్మూ కాశ్మీర్ విలీనం

కాశ్మీర్ రాజ్యాంగసభ చేసిన నిర్ణయాలు మిగతా భారత దేశంలోని ప్రజాతంత్ర ఉద్యమాని కత్యంత ప్రధానమైనవి. పాక్ - అమెరికా సైనిక ఒడంబడికవల్ల మనదేశ స్వాతంత్ర్యానికి ప్రమాదం వాటిల్లే పరిస్థితుల్లో కాశ్మీర్ రాజ్యాంగసభ భారత దేశంతో లీనంకావాలనే నిర్ణయాన్ని ఖాయపరుస్తూ తీర్మానించింది.

అమెరికన్ సామ్రాజ్యవాదులు యీపిడంబడిక ద్వారా సోవియటు యూనియన్, చైనా ప్రజా రిపబ్లిక్‌ల సరిహద్దుల వద్ద సైనిక స్థావరాలు నిర్మించుకోడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రయత్నాలు మొట్టమొదట మనదేశ స్వాతంత్ర్యానికి పెద్ద ముప్పుతెచ్చి పెడతాయి. ఇట్టి పరిస్థితుల్లో కాశ్మీర్ రాజ్యాంగసభ భారత దేశంతో లీనంకావాలని నిర్ణయించడం ప్రపంచ శాంతికి ఎంతో దోహదం చేస్తుంది.

[శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య]

కాశ్మీర్ రాజ్యాంగసభ చేసిన నిర్ణయాన్ని భారతదేశంలోని ప్రజాస్వామ్య వాదులంతా ఆహ్వానిస్తారు.

కాశ్మీర్ ప్రజలకు సూచనలు

జమ్మూ కాశ్మీర్ రాష్ట్రపు యొక్క భవిష్యత్తును గురించి యింతవరకు ఇదమిద్ధమైన నిర్ణయమేమీ జరక్కపోవడం ఎక్కడికి వెడితే అక్కడ దొంగ సారాయి కాచిన పీకికి గుక్కపెట్టింది. అంతటితో వారు వెనక్కు మళ్ళారు. అన్ని జిల్లాలు తిరిగినట్లయితే రామమూర్తి కమిటీవారు మద్య నిషేధ చట్టాన్ని సవరించాలని కాక రద్దు చేయాలని ఖరాఖండీగానే చెప్పి ఉండేవారు.

♦ ♦ ♦

మద్యనిషేధ చట్టం అమలు జరుగుటంలో ప్రజలు ఏ మాత్రం సహకరించలేదని ఆంధ్ర పత్రిక ప్రజలపై అభాండం వేసింది. క్రతోపయోగం కాని చట్టాలకు ప్రజలు సహకారం అభిలషిస్తారని విషయం చరిత్ర చెప్పిన విషయమేకదా! చట్టాన్ని అమలుజేసే ప్రభుత్వ ఉద్యోగులే కాచి వేసుకున్నట్లు మేస్తుంటే, వారి పైనున్న మంత్రులు తమ్ముళ్ళనట్లు ఊరుకుంటే ప్రజలు సహకారం ఇచ్చేది ఎవరికి?

తప్పుమీద తప్పులు కాంగ్రెసు ప్రతిష్టకోసం మద్యనిషేధచట్టం ఉండితీరాలని చెప్పేదేగా మీటింగు చెప్పేస్తే ఏబాధలేదు! కాని ఇదేదో స్వాతంత్ర్య సమరపోరాటం చేసిన పోరాటంలో భాగమని ఆంధ్రపత్రిక సమర్థించబోవటం మాత్రం విచిత్రం! స్వాతంత్ర్య సమరపోరాటం జరిగిన పోరాటంలో అరిదెబ్బలు తిన్నవి, పిడిబిగ్‌లు చేసినది ప్రజలకు ముందుగా ఇంత తిండి, బట్టా అభివృద్ధి చేస్తుందనీ, ప్రజలను పీడించేవారి బాధ తగ్గుతుందనీ కాదా యేమిటి? ఏమి చేసినా ఏమి చెయ్యకపోయినా మద్య నిషేధమైనా చేసామనీ కాంగ్రెసు నాయకులు చెప్పుకోవటం కోసం అంటే బాగుండేది కదా!

♦ ♦ ♦

మద్యనిషేధం జనప్రదం అవడానికి, అందుకు ప్రజాభిప్రాయాన్ని అనుకూలంగా మార్చడానికి కాంగ్రెసు నాయకులకు "ఆంధ్ర పత్రిక" ఇంకో రహస్యకూడా చెప్పింది అదేమంటే గీత పనివారికి పునరాదాయం కల్పించవలసిందిఅని. జమీందారీవిధానంరద్దుచేసినందుకు జమీందార్ల "పునరాదాయం" నిమిత్తం లక్షలు కోట్లు ధారాదత్తం చేయగల కాంగ్రెసు నాయకులకు ఈ "పిట్టకథ" ఇతరులకు తెలియలేదో, లేక ఎవరూ చెప్పలేదో, నిజంగా తెల్సుకోవలసిన విషయమే. అయినా, రాజకీయబాధితులు పేర సంజీవరెడ్డిగారి నుంచి "పెద్దలు" లక్షలు ఖరీదుచేసే భూములు తీసుకుని "పునరాదాయం" పొందుతూ ఉంటే ఇక గీత కార్మికులకు లంచంచేయమిటి?

♦ ♦ ♦

"రామమూర్తి కమిటీ వారి సిఫారసులను రద్దు చేయడమో మద్యపాన నిషేధాన్ని రద్దు చేయడమో ఆంధ్ర మంత్రివర్గం తేల్చుకోవాలని" "ఆంధ్రపత్రిక" హెచ్చరించుతోంది. అసలు సమస్య మద్యపాన నిషేధచట్టాన్ని రద్దు చేయడమో లేక మంత్రివర్గంవారు తమ్ము తాము 'రద్దు' చేసుకోవడంలో ఇంకొక అడుగు ముందుకువెయ్యడమో తేల్చుకోవాలని ప్రజలంటున్నారు!

జమ్మూ కాశ్మీర్‌ను ఇండియా - పాకిస్తాన్‌ల మధ్య రెండు భాగాలుగా విడగొట్టాలనే నిజాయితీ లేదనీ కాశ్మీర్‌లోయ పాకిస్తాన్‌కీ, జమ్మూ భారతదేశానికీ స్వాధీనం చేయబడితే సమస్య తరిష్కారమవుతుందని సూచనలు చేశారు.

జగమెరిగిన సత్యం

కాశ్మీర్ భారతదేశంలో లీనమవాలనే నిర్ణయాన్ని ఏనాడో కాశ్మీర్ రాజ్యాంగసభ ఖాయపరచియుండవలసిందని, భారత ప్రభుత్వం యిందుకంగీకరించక పోవడంవల్లనే కాలయాపనజరిగిందనీ అందరికీ తెలుసు. జమ్మూ కాశ్మీర్ ప్రజలు జనమత్య నిర్ధారణ ద్వారా తమ భవిష్యత్తును నిర్ణయించుకోవచ్చునని భారత ప్రభుత్వం ప్రకటించి సంవత్సరాలైన ఇదిఇట్టినిర్ణయానికి వచ్చి గారవనీ దిగాడు.

జనమత్య నిర్ధారణకుండవల్సిన అనుకూల పరిస్థితులు

కాశ్మీర్‌నుంది బ్రిటిష్ - అమెరికన్ ఏజంట్లను పూర్తిగా వెళ్ళగొట్టిన తర్వాతనే, పాకిస్తాన్ సేనలు ఆక్రమించి ఉంచుకుంటంబడ్డ తర్వాతనే, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం యాదృచ్ఛికంగా ఏర్పడ్డ కాశ్మీర్ ప్రభుత్వాన్ని రద్దుచేసి సమస్యమైనతర్వాతనే, ఎవరెవరో వచ్చి వెళ్ళగోరే కాందిశీకులందరికీ సరియైన పునరావాస సౌకర్యాలేర్పడ్డ తర్వాతనే కాశ్మీర్‌లో జనమత్య నిర్ధారణ సాధ్యమవుతుందని దేశంలోని ప్రజాస్వామ్య వాదులు వాదుతూనే వచ్చారు.

ఇట్టి అనుకూల పరిస్థితులేర్పడి వచ్చాడే, అసియాదేశాలకు చెందిన తటస్థ పరిశీలకుల పర్యవేక్షణ క్రింద కాశ్మీర్‌లో జనమత్య నిర్ధారణ సాధ్యమవుతుంది. అమెరికన్ సామ్రాజ్యవాదులుగాని బ్రిటిష్ సామ్రాజ్యవాదులుగాని కయమించే "పెప్సి సైట్" అధికారుల" అవ్వర్యం క్రింద మాత్రం జనమత్య నిర్ధారణ జరగకూడదు.

ఇట్టి పరిస్థితులు లేనప్పుడు జమ్మూ కాశ్మీర్ ప్రజలూ ప్రభుత్వం తమ భవిష్యత్తునుగూర్చి ఎట్టి నిర్ణయం చేయకుండా తాత్సారం చేయబడేకదా.

ఎట్టకేలకు భారత ప్రభుత్వం ఈ కఠిన సత్యం ముందు తలవొంచవలసి వచ్చింది. ముఖ్యంగా అమెరికన్ సామ్రాజ్యవాదులు పాకిస్తాన్ ప్రభుత్వాన్ని పైపైనగా "బలీయమైనదా"డానికీ కాశ్మీర్‌ను తమ సైనిక స్థావరంగా చేసుకోడానికీ కుట్రలు జరుపుతున్న పరిస్థితుల్లో భారత ప్రభుత్వం తాత్సారాన్ని గురించడం ప్రశంసించదగ్గ విషయమే.

ఉపేక్షాభావం ప్రమాదకరం

అయితే, కాశ్మీర్‌లో నేడున్న పరిస్థితి యెడల ఉపేక్షా భావం వహించడం ప్రమాదకరం. జమ్మూ-కాశ్మీర్‌లోని అభివృద్ధి నిరోధక శక్తులు తిరిగి ప్రజల్లో గందరగోళాన్ని, అనుమానాలను రేకెత్తించవచ్చు. కాశ్మీర్ ప్రజలు రాజ్యాంగసభతో భారత ప్రభుత్వానికి బలియిచ్చబడ్డారనీ, వారి హక్కులన్నీ అపహరింపబడ్డాయనీ ప్రచారం లేవదీయవచ్చు.

రాజ్యాంగసభ యిప్పుడు భారత దేశంతో సెటిల్అవ్వాలంటూన్న సంబంధాలు ఢిల్లీ ఒడంబడికను మించిపోయేటట్లు వారు చిత్రిస్తారు. ఇది సంపూర్ణ నిజం తప్పకుండా కాకపోయినా, యిందు కోసమే గత సంవత్సరం జమ్మూ ప్రజా పరిషత్తు, జనసంఘం ఒక ఉద్యమాన్ని నడిపాయనీ వాడిస్తారు. తమ వాదనను బలపరచుకోడానికి ప్రజా పరిషత్తు జనసంఘాలవారు ఒక వ్యాసాలను ఎత్తిచూపుతారు.

దురదృష్టకరమైన విషయం

ప్రస్తుతం కాశ్మీర్ ప్రభుత్వంలోఉన్న నాయకులు జమ్మూలోని అభివృద్ధికోసం ఖర్చులకు, మతతత్వవాదులకు యిచ్చే ప్రతిపాదనల్ని, మూసే ఉద్యోగాల్ని వీరు అవకాశంగా తీసుకుంటారు. దురదృష్టవశాత్తు యీ మధ్య కాశ్మీర్ ప్రభుత్వం రాష్ట్రంలోని అభివృద్ధికోసం ఖర్చుల్ని, మతతత్వవాదుల్ని సంతృప్తిపరచే ధోరణి కనిపిస్తోంది.

అందుచేత భారతదేశంలోని ముఖ్యంగా కాశ్మీర్‌లోని ప్రజాతంత్ర వాదులు యీ సూచనలను గురించి తెలుసుకోవడం ఎంతో అవసరం.

తెలుసుకోదగ్గ సంగతులు

ఈ సూచనలవల్ల భారత దేశంలో చేరి కాశ్మీర్‌కు స్వపరిపాలనాధికారం గ్యారంటీ చేయబడుతూందా లేదా?

జమ్మూ కాశ్మీర్ ప్రజలకు ప్రజాతంత్ర హక్కులు, ఆర్థిక సాంస్కృతిక అభివృద్ధికి అవకాశాలు గ్యారంటీ చేయబడుతున్నవా లేదా?

ఈ ప్రశ్నలకు "ఔను" అనే జవాబు లభించినప్పుడే, అన్ని సూచనలూ అభిప్రాయంగా అమలు జరిగినట్లయితే జమ్మూ కాశ్మీర్ ప్రజల హృదయపూర్వక సహకారాన్ని పొందవచ్చు. అప్పుడే, బ్రిటిష్ - అమెరికన్ సామ్రాజ్యవాదుల కుట్రలను భగ్నం చేయవచ్చు. (సశేషం)

మైమెన్‌సింగ్‌లో అరెస్టులు

ఢాకా, ఫిబ్రవరి 20

గత రెండు దినాలలోను ఎన్నికల సంఘర్షణల సందర్భంలో 29 మందిని ప్రజారక్షణ చట్టంక్రింద మైమెన్‌సింగ్‌లో ప్రభుత్వం అరెస్టుచేసింది.

"టర్కీతో పాకిస్తాన్ ఒడంబడిక తగదు"

పాక్ సోషలిస్టు నాయకుని ప్రకటన

కరాచీ, ఫిబ్రవరి 21

టర్కీతో పాకిస్తాన్ రాజకీయ ఆర్థిక సహకార ఒడంబడికకు వచ్చే కన్నా అది తటస్థంగావుంటే బాగా వుండేదని పాకిస్తాన్ సోషలిస్టుపార్టీ కార్యదర్శి యూసుఫ్ సాగర్ నేడొక ప్రకటనచేశాడు. పాకిస్తాన్ ఏ కూటమితోనూ చేరరాదని పొరుగు రాజ్యాలతో స్నేహంగా వుండాలనీ సాగర్ అన్నాడు.

స్పెయిన్‌లో అమెరికా యుద్ధ వేదికలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 21

ఇటీవల కుదిరిన స్పెయిన్-అమెరికా సహకారంగురించి ప్రకారం జరిగే మొట్టమొదటి చర్యగా స్పెయిన్‌లోని అట్లాంటిక్ తీరంలో కాడిజ్ వద్ద ఒక పెద్ద అమెరికన్ నౌకా స్థావరం నిర్మింపబడుతుందని ఇక్కడ సెనేటర్ డెస్ మాన్వెజ్ బయటపెట్టారు.

ఈనిర్మాణానికి 20 కోట్ల డాలర్లు ఖర్చుపెట్టడానికి అమెరికా ప్రభుత్వం నిశ్చయించిందనీ, స్పెయిన్‌లోని విమాన కేంద్రాలను కాకలిగిన పెట్రోలు మొదలైనవాటి సరఫరా కూడా అక్కడ నుండే జరుగుతుందనీ అతను తెలిపాడు. అతను ఈ మధ్యనే స్పెయిన్ నుండి తిరిగివచ్చాడు.

స్పెయిన్ దేశమంతటా విమానాలకు కంట్రోలు చేయడానికీ, వివిధ దేశాల్లోని అమెరికన్ విమాన స్థావరాలతో, స్పెయిన్‌లోని స్థావరాలు సర్వదా సంబంధాలు కలిగివుండేటందుకూ, తగిన కంట్రోలు కేంద్రాన్ని కూడా అమెరికా వారు అక్కడ నిర్మిస్తారని అతడు తెలిపాడు.

స్పెయిన్ దేశపు మధ్యధరా సముద్రతీరంలో కూడా ఒక పెద్ద విమాన కేంద్రాన్ని నిర్మించేందుకు అమెరికా నిశ్చయించుకున్నదట.

అమెరికా శాసనసభ్యుడ్వినియోగ ఉపసంఘంలో ఈ వివరాలన్నీ తెలిపాడు. "అట్లాంటిక్ కూటమితో స్పెయిన్‌ను కూడా చేర్చడానికి తగిన చర్యలను అమెరికా ప్రభుత్వం వెంటనే తీసుకోవాలి. బ్రిటన్, ఫ్రాన్సు ప్రభుత్వాలు తెలివి తక్కువతనంతో ద్వంద్వ నీతిని అవలంబిస్తున్నాయి"నని అతనన్నాడు.

కీన్యాలో బ్రిటిష్ రాక్షస కృత్యాలు

'ట్రూత్' పత్రికలో వ్యాసం

సోవియట్ ట్రేడ్‌యూనియన్ పత్రిక 'ట్రూత్' కీన్యాలో బ్రిటిషు వలసపాలకులు జరిపే రాక్షస చర్యల్ని బట్టబయలుపెడుతూ ఒక వ్యాసాన్ని ప్రకటించింది.

ఈ రాక్షస కృత్యాలన్నీ, మావ మావ అనే సంస్థను నిర్మూలించటం అనే పేరుతో జరుగుతున్నాయనీ, అసలు పేరుగల సంస్థ కీన్యాలో లేదనీ, అది బ్రిటిషు పరిపాలకులు, తమ రాక్షస కృత్యాల్ని కప్పిపుచ్చు కునేందుకుగాను సృష్టించుకున్న పూహాసంస్థ మాత్రమేనని ఆ వ్యాసం తెలియజేస్తోంది.

'కీన్యా ప్రజల వీరోచిత పోరాటం' అనే ఈ వ్యాసం వ్రాసిన జి. మిలికోవా ఆ ప్రజలను భయపెడ్తున్న 'యుద్ధసదృశస్థితు'ల గురించి ఇలా వ్రాసింది:

"పరిపాలకులు సాగిస్తూన్న రాక్షస కృత్యాలు ఒక సంవత్సరంక్రిందట కీన్యా ప్రజల్ని నానాబాధలైన హింసలకు గురిచేస్తూన్నాయి.

"అగ్నికి ఆహుతైపోయిన గ్రామాలు, వేలసంఖ్యలో హత్యచేయబడ్డ ప్రజలు, నచులైపోరే నెత్తురు, కన్నీటి సముద్రాలు - ఇవీ స్వాతంత్ర్యమూ, మానవహక్కులూ కావాలని కోరుతున్న కీన్యాప్రజలు చెల్లించవలసివచ్చిన ఖరీదు."

110 మందికి పైగా ఆఫ్రికన్ల హత్య

కెన్యాలోని బ్రిటిష్‌వారి ఘాతుకం

నైరోబీ, ఫిబ్రవరి 21

మావ మావ అని సాకుచెప్పి, బ్రిటిష్ సైనికులు, పోలీసులు కలిసి కెన్యాలో గత వారాంతంలో మొత్తం 110 మందికి పైగా ఆఫ్రికన్లను హత్యచేశారు.

కెన్యాలోని ఫోర్ట్‌హాల్ రిజర్వేషన్‌లో జనరల్ కార్కో నాయకత్వాన మావ మావల ప్రధాన సైన్యం ఉన్నదనీ, అది బ్రిటిష్ సేనలతో తలపడిందనీ, ఆ పోరాటంలోనే వీరంతా చనిపోయారనీ బ్రిటిష్ అధికారులు అంటున్నారు. ఇంతపెద్ద 'పోరాటం'లోనూ ముగ్గురు పోలీసులకు కొద్దిపాటి దెబ్బలు మాత్రమే తగిలాయట.

తొమ్మిదిమంది ఊరి మావ్ మావ్ లనే సాకుతో

నైరోబీ, ఫిబ్రవరి 20

మావ మావ ప్రమాణాన్ని స్వీకరించేందుకు వ్యతిరేకించిన ఒక మేయా క్రిట్రియాను శ్రీరాం చంపారనే కారణంతో, తొమ్మిదిమంది మేయా జాతీయులు పునీతులయ్యారు.

టర్కీ - పాక్ సంధివల్ల ఇతరరంగాలలోతమ విధానం మారదటు

టర్కీ విదేశాంగమంత్రి ప్రకటన

ఐ.ఎన్.ఎస్. కార్యాలయం, ఫిబ్రవరి 21

టర్కీ - పాకిస్తాన్ సంధిపట్ల టర్కీ శత్రుత్వం పెంచుకోవడం నుంచో పాక్ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, పాక్ ప్రధాని ప్రసంగంలోని కొన్ని భాగాలతో టర్కీలో అసంతృప్తి బయలుదేరినట్లు తెలుస్తూందని పి. టి. ఐ. ప్రత్యేక విలేఖరి నేడు వ్రాస్తున్నాడు.

వలస ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సిరియా, ఆఫ్రికాదేశాలు పోరాడుతున్న ఉద్యమానికి టర్కీ ఎల్లవేళలా మద్దతుగా వుంటూ వచ్చింది. అరబ్ దేశాలు స్వాధీనపరుచుకున్న ఇజ్రాయిల్ పట్ల టర్కీ స్నేహంగానే వుంటూ వచ్చింది. ఇజ్రాయిల్‌తో తగాదాలోను, టునీషియా, మొరాక్కోలలోని ఉద్యమాలలోను పాకిస్తాన్ అరబ్ దేశాలకు అండగా నిలుస్తానని పాక్ ప్రధాని ప్రకటించిన కారణంగా దేశాన్ని టర్కీ విదేశాంగ మంత్రి ఈ క్రింది ప్రకటన చేయవలసి వచ్చిందని అనుకొంటున్నారు. "మాకు ప్రస్తుతంగా సంబంధించి తగాదాలలోనూ ప్రభుత్వ విధానం తటస్థతలవలనూ వుంటోంది."

ఇలాంటి ప్రకటనలలో కొత్తదనం లేకపోయినా టర్కీ - పాకిస్తాన్ సంధి ప్రారంభంలో ఇది సుధీర్ఘంగా కనిపించిందని అభిజ్ఞులు అంటున్నారు.

- ఇండియా - ఆఫ్ఘనిస్తాన్‌లు మిత్రత్వ స్నేహపూర్వక దేశాలని ఇండియాలోని ఆఫ్ఘనిస్తాన్ రాయబారి డాక్టర్ నజీబ్ ఉల్లాఖాన్ పేర్కొన్నారు.

చైనా కార్మిక నాయకులకు సింహళంలో సన్మానం

కొలంబో, ఫిబ్రవరి 20

ఆసియా, సూదూరప్రాచ్య ఆర్థికసమితి సమావేశానికి హాజరయ్యేందుకు ఇచటికి ప్రపంచ కార్మికసమాఖ్య తరఫున వచ్చిన నలుగురు చైనా ప్రతినిధులకు చైనా-సిలోన్ మైత్రీసంఘ తరఫున సన్మానం జరిగింది.

సన్మానానికి హాజరయిన వారిలో భారత హైకమిషనర్ సి. సి. దేశాయి సింహళ భారత కాంగ్రెసు అధ్యక్షుడు తొండమాన్ మొదలైనవారు ఉన్నారు.

చైనా-సింహళ మైత్రీ సంఘ కార్యదర్శి మాట్లాడుతూ, నలుగురు చైనా ప్రతినిధులు తమ దేశానికి రావటం ఇదే మొదటిసారి అన్నాడు. నలుగురు చైనా ప్రతినిధులకు భారతదేశంలో నెహ్రూ రాజేంద్రప్రసాద్, రాజగోపాలాచారి మొదలైన వారిచ్చిన సన్మానాలను పత్రికలలో చదివామనీ, సింహళంలో కూడా అట్టి సంబంధం ఎంతో దూరాన లేకపోవటమన్నాడు.

సింహళ ప్రధాని చైనా సాంస్కృతిక రాయబారివర్గం తమ దేశంలో అడుగుపెట్టరాదని నిషేధించినవిషయం పాఠకులకు విదితమే.

చైనా ప్రతినిధులాయనను లీచీపో చైనా ఘనానికి చైనా అల్లికవస్తువులను బహూకరించాడు. సింహళ మిత్రులకు సంబంధించిన కొన్నింటిని సింహళ - చైనా మైత్రిసంఘం బహూకరించింది.

టాస్ విలేఖరులపై నిషేధం

ప్రభుత్వ పార్టీ సభకు హాజరు కారాదట

కొలంబో, ఫిబ్రవరి 20

అధికారంలో వున్న యునైటెడ్ నేషనల్ పార్టీ వార్షిక సభకు సోవియటు వార్తాసంస్థ టాస్ విలేఖరులను రాకూడదని సింహళ ప్రభుత్వం నిషేధించింది. కాండీలో జరిగిన ఆసియా దూరప్రాచ్య ఆర్థికసమితి సమావేశానికి హాజరయిన ఈ సభ్యులు మాస్కోకు వెళుతూ ఇచటికి వచ్చారు.

ఈ విలేఖరులను ఆహ్వానం పంపలేదనీ, సభ జరిగే కొద్ది నిమిషాలముందు వారిని వెళ్ళిపోవలసిందనీ ప్రభుత్వం తెలియజేసిందనీ "సిలాన్ అబ్జర్వర్" అనే పత్రిక తెలియజేసింది.

కాని టాస్ విలేఖరుల నాయకుడు ప్రోనిన్ ఇలా తెలియజేశాడు.

"మాకు యునైటెడ్ నేషనల్ పార్టీ కార్యదర్శి నుండి టెలిగ్రామ్ ద్వారా అనుమతి వచ్చింది. ఆపార్టీకి చెందిన ఒక అధికారి మమ్మల్ని ఈ సభకు తీసుకు వెళ్ళాలనుకూడా. మేం టెలిగ్రామ్ చూపించాం. కాని ఇది పొరపాటున జరిగిందని ఆ పార్టీ కార్యనిర్వాహకవర్గం తెలియజేసినందున మేము సభ నుండి వెళ్ళిపోయాం."

ప్రోనిన్ "టాస్" విలేఖరిగా ఢిల్లీలో నాన్రేడ్లు పని చేశాడు.

తెఖులు

వరివిత్తనాలు సప్లయిదార్ల అగచాట్లు

మహాశయా!

తెనాలి - రేపల్లె తాలూకాలలో ప్రభుత్వంవారు రైతులవద్దనుండి వరి విత్తనాలు డిసెంబరునెలలోనే ప్రొక్యూర్ చేసుకొన్నారు. రైతులకిచ్చే ధరకూడ వారాని కొకసారి మార్చుకున్నారు. జనవరిలో ఒ 18 రు 18-4-3 అ నిర్ణయించినారు. జనవరి చివరలో ఒ 18 రు 20-1-3 అ నిర్ణయించినారు. మరల ఫిబ్రవరిలో మార్కెట్ రేటు ఇచ్చెదమని తెలియజేసినారు. కాని ఇంతవరకు ఎవ్వరికీ డబ్బు ఇవ్వలేదు. రైతులు తాకట్టు పెట్టి చుట్టుకుంటుకు, ఎరువులు కొనుటకు, ఇంకా కనగన్న మెంటు లోన్సు తీర్చుటకు డబ్బులేక చాలఆర్థకష్టపడుతున్నారు. చాలమంది రైతులు తమ ధాన్యం తమకిప్పించమని డిమాండ్చేస్తున్నారు. ప్రభుత్వం తమకిప్పించకపోతే ఈ క్రింది ప్రకటన చేయవలసి వచ్చిందని అనుకొంటున్నారు. "మాకు ప్రస్తుతంగా సంబంధించి తగాదాలలోనూ ప్రభుత్వ విధానం తటస్థతలవలనూనే."

ఇలాంటి ప్రకటనలలో కొత్తదనం లేకపోయినా టర్కీ - పాకిస్తాన్ సంధి ప్రారంభంలో ఇది సుధీర్ఘంగా కనిపించిందని అభిజ్ఞులు అంటున్నారు.

- ఇండియా - ఆఫ్ఘనిస్తాన్‌లు మిత్రత్వ స్నేహపూర్వక దేశాలని ఇండియాలోని ఆఫ్ఘనిస్తాన్ రాయబారి డాక్టర్ నజీబ్ ఉల్లాఖాన్ పేర్కొన్నారు.

రంగులు మారే గులాబి

మాస్కో, ఫిబ్రవరి 20

స్టాలిన్ బహూకృతి అందుకున్న సోవియటు తోటమాలి, ఇవాన్ కోల్టిసెవ్, అంటుబొట్టి ఒక క్రొత్త రకపు గులాబీపువ్వును సృష్టించాడు.

ఈ గులాబికి 'విశ్వకోశ' అనే నామకరణం చేశారు. ఈ పూవు వారాని కొకసారి రంగులు మార్చి, నిత్య నూతనంగా కన్పిస్తుంది.

ఈ పూవు ప్రథమంలో తెల్లగానూ, తర్వాత పాటలవర్ణంగానూ, అతరువాత పసుపుపచ్చగానూ, తర్వాత, లేతగోధుమరంగుగానూ, చివరకి లేత ఎరుపు రంగుగానూ పుట్టుతుంది.

హంగేరియన్ ఉపాధ్యాయుల అభినందనలు

పశ్చిమ బెంగాల్ ఉపాధ్యాయులకు

బొంబాయి, ఫిబ్రవరి 20

హంగేరియన్ ఉపాధ్యాయుల సంఘ కేంద్రకమిటీ పశ్చిమ బెంగాలు ఉపాధ్యాయుల సమ్మెను అభినందిస్తూ ఒక టెలిగ్రాం పంపింది.

అందులో ఇంకా యిలా వుంది: తక్కువ జీతాలకు వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ ఉపాధ్యాయులు సాగిస్తున్న సమ్మె వారి శాంతివాంఛను ఎంతగానో చాటి చెబుతోంది. సంస్కృతి ప్రతినిధులను ఉపేక్షించి, దమనం, నిర్బంధంకంటే అధికలాభాలను కడించజాలదేవారికి ఇదొక వ్యతిరేకం.

అస్సాంలో రాష్ట్రపతి

గౌహతి, ఫిబ్రవరి 21

రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ సస్వా రాష్ట్ర రాజధాని గౌహతిలో నూతన హైకోర్టు భవనానికి శంకుస్థాపన చేశారు.

అటు పిమ్మట, గౌహతి విశ్వవిద్యాలయ భవనాలను కూడా శంకుస్థాపన చేసి, గౌహతి, డిబ్రూగర్ బయలుదేరారు.

తొమ్మిదిమంది ఊరి మావ్ మావ్ లనే సాకుతో

నైరోబీ, ఫిబ్రవరి 20

మావ మావ ప్రమాణాన్ని స్వీకరించేందుకు వ్యతిరేకించిన ఒక మేయా క్రిట్రియాను శ్రీరాం చంపారనే కారణంతో, తొమ్మిదిమంది మేయా జాతీయులు పునీతులయ్యారు.

టర్కీ - పాక్ సంధివల్ల ఇతరరంగాలలోతమ విధానం మారదటు

టర్కీ విదేశాంగమంత్రి ప్రకటన

ఐ.ఎన్.ఎస్. కార్యాలయం, ఫిబ్రవరి 21

టర్కీ - పాకిస్తాన్ సంధిపట్ల టర్కీ శత్రుత్వం పెంచుకోవడం నుంచో పాక్ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, పాక్ ప్రధాని ప్రసంగంలోని కొన్ని భాగాలతో టర్కీలో అసంతృప్తి బయలుదేరినట్లు తెలుస్తూందని పి. టి. ఐ. ప్రత్యేక విలేఖరి నేడు వ్రాస్తున్నాడు.

వలస ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సిరియా, ఆఫ

శాసనసభ గ్రంథాలయం

ఆంధ్రశాసనసభలో ప్రశ్నోత్తరాలు

కర్నూలు, ఫిబ్రవరి 22

ఆంధ్రశాసనసభ గ్రంథాలయానికి, శాస్త్రీయంగా ముద్రాపు ప్రభుత్వం 2400 పుస్తకాలను ఇచ్చిందని, మొత్తం 15,000 పుస్తకాలతో కమిటీ రాష్ట్ర గ్రంథాలయాన్ని ఉభయ ప్రభుత్వాల మధ్య మంచి పెట్టడం జరగలేదని ఉపముఖ్య మంత్రి సంజీవరెడ్డిగారు, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ముళ్ళపూడి వీరభద్రంగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

ఉమ్మడి ప్రభుత్వ గ్రంథాలయంలో ఆంధ్రప్రభుత్వానికి మనకు వచ్చినంగా, లేనిచో దానిని సంపాదించేందుకు ప్రభుత్వం ఎట్టి కృషి చేస్తున్నది అని శ్రీ వీరభద్రంగారు ప్రశ్నించారు.

ఉపముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు తన సమాధానంలో ఇంకా ఇలా అన్నారు.

"అస్తి అప్పుల పంపకం జరిగేటప్పుడు గ్రంథాలయం విషయం కూడా చర్చిస్తాము. పుస్తకాలు కొనటానికి 20 వేలు మంజూరుచేసాము. ముఖ్యమైన కొన్ని పుస్తకాలను అప్పుడే కొన్నాము. గ్రంథాలయాన్ని సర్వసమగ్రంగా చేస్తాము"

అదనపు ప్రశ్నలకేమో ఆత్మవసరమైన పరిపాలన రిపోర్టులకూడా మనకు లేవని, శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, ఖండవల్లి కృష్ణారావుగార్లు అన్నారు. ఇంత చిన్న విషయంలోనే ఇంత అన్యాయం జరిగితే, పెద్ద విషయాలలో ఇంకా ఎక్కువ అన్యాయ జరగదా అని వ్యవస్థాపక సభ్యుడు ముండపల్లి భావయ్యచౌదరిగారన్నారు. (వి వి)

ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి

ఆంధ్ర ప్రభుత్వం కృషిచేయాలని 40 మంది శాసన సభ్యుల విజ్ఞప్తి

కర్నూలు, ఫిబ్రవరి 22

అన్ని విధాలా వెనుకబడివున్న ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ఆంధ్ర ప్రభుత్వం, రవాణాకు, సంతెలు, నీటిపారుదల యేర్పాటుచేసి కాలనైజేషన్ పథకాలను అమలుజరపాలని సూచిస్తూ అన్ని పార్టీలకు చెందిన 40 మంది శాసనసభ్యులు సంతకాలు చేసినమెమొరాండమును నిన్నను ఆర్థిక మంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారికి అందజేసారు.

చిరకాలంగా అశ్రద్ధ చేయబడంవలన యేజెన్సీ ప్రాంతవాసులు అన్నివిధాలా వెనుకబడి వున్నారనీ ఆ ప్రాంతాల అభివృద్ధికిగాను సంవత్సరానికి కోటి రూపాయలు చొప్పున అయిదు సంవత్సరాలు కేంద్రం నుండి సహాయం పొందాలనీ, ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంతాలలో రోడ్లు, కాలిబాటలు, వాగులపై వంతెనలు నిర్మించాలనీ, నీటిపారుదల యేర్పరిచి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడాలనీ మెమొరాండములో పేర్కొన్నారు.

రాయబాటులకు సమాధానం చెపుతూ శ్రీ విశ్వనాథంగారు ఈ విషయంలో ఆంధ్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోగలదని తెలియజేసారు.

ఇసుకపల్లి - పల్లెకోన ప్రజాసేవకులకు సన్మానం

రేపల్లె, ఫిబ్రవరి 17

రేపల్లె తాలూకా ఇసుకపల్లి - పల్లెకోన బాంబు కేసులో అక్రమంగా పోలీసులచే ఇరికించబడి కేంద్ర ప్రభుత్వ ఆయుధ చట్టంక్రింద శిక్ష విధించబడిన 13 గురు ఖైదీలు విడుదలైన సందర్భంలో నిన్న రాత్రి మంత్రి పాలెంలో సన్మానం జరిగింది.

ఈ సన్మాన సభకు తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ పి లక్ష్మణరావుగారు అధ్యక్షత వహించారు. జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ కొరటాల సత్యనారాయణగారు, తాలూకా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ ఘంటా శీతారామయ్యగారు వేదికలో వున్నారు. ఆర్థికసంక్షోభం, ప్రజాపోరాటాలు ప్రభుత్వం అనుసరించే సామ్రాజ్యవాద, భూస్వామ్య అనుకూల విధానాలను గూర్చి, విశ్వ ప్రజాతంత్ర ప్రభుత్వ అవసరాన్ని గూర్చి విపులంగా ఉపన్యసించారు.

అనంతరం శ్రీ మోహన్ దత్తం జారిచే "కష్టజీవి" బుర్రకథ చెప్పబడింది. (వి. వి.)

సెప్రూ విదేశాంగ విధానం

గుడివాడ మేధావుల సభలో శ్రీ బసవపున్నయ్య నిశితవిమర్శ

[విశాలాంధ్ర విలేఖరి]

గుడివాడ, ఫిబ్రవరి 16

బ్రిటిషు, అమెరికన్ సామ్రాజ్యవాదులతో పొత్తు ఉన్నంతకాలం కామన్వెల్తు దేశాలతో సఖ్యత వున్నంతకాలం, ఇండియా పారిశ్రామికాభివృద్ధిని గాని, ఆర్థికాభివృద్ధినిగాని సాధించలేదనీ, సెప్రూ ఎంత హుంకరించినా యిది వాస్తవ విషయం అనీ, ఆంధ్ర కమ్యూనిస్టునాయకులు శ్రీ మాకినేని బసవపున్నయ్యగారు గుడివాడ పట్టణ మేధావుల సభలో హెచ్చరించారు.

గుడివాడ పట్టణానికి 14 వ తేదీన శ్రీ జాగిరెడ్డి, బసవపున్నయ్యగార్లు రాక సందర్భంలో పట్టణ ప్రముఖులు, మేధావులు యీ సమావేశాన్ని ఏర్పాటుచేశారు. డాక్టరు అడ్సుమిల్లి శాలాయణరావుగారు అధ్యక్షత వహించారు.

శ్రీ పొట్టి శ్రీరాములు మునిసిపల్ హైస్కూలులో జరిగిన యీ సభకు దాదాపు 400 కు పైగా డాక్టర్లు, న్యాయవాదులు, కాలేజీ లెక్చరర్లు, వ్యాపారస్తులు, విద్యార్థులు, ఇతర పెద్దలు హాజరయ్యారు.

శ్రీ బసవపున్నయ్యగారు ఉపన్యసిస్తూ, ఇలా అన్నారు:

ఇండియా విదేశాంగ విధానం ప్రపంచ శాంతిని కాపాడుతుందా? అంతర్జాతీయ రంగంలో ఇండియా పేరు ప్రఖ్యాతి గడించిందని ప్రధాని నెహ్రూ అంటున్నారు అదే మాటను దేశంలోవున్న కాంగ్రెసువాదులందరూ కోటిపాటగా పాడుతున్నారు. అదే విషయాన్ని చాలామంది మేధావులు నమ్ముతున్నారు. కాని వాస్తవం ఏమిటి?

బానిస స్వాతంత్ర్యం

మన దేశరక్షణ విషయం చూడాలన్నా మనకు కావలసిన విమానాలు, ఓడలు, టాంకులు, తుపాకులు, చివరకు మిలిటరికి కావలసిన బూట్లుకూడా ఇతర దేశాలమీద మనం ఆధారపడుతున్నాం. వీటిని తయారుచేసే కంపెనీలు, పరిశ్రమలు మన దేశంలో లేకపోవటంవల్ల దేశరక్షణ బలహీనంగా తయారయింది. మన సైన్యానికి, పదాతి దళాలకు, నావికా సైన్యానికి, విమాన దళానికి బ్రిటిషు ఆఫీసర్లు కమాండర్లు. ఇట్టి పరిస్థితులు మనకున్నప్పుడు ఒక్క పరిశ్రమకూడా పెట్టుకోవటానికి మనకు అవకాశంలేని స్వాతంత్ర్యం, స్వాతంత్ర్యం అవుతుందా? బానిస స్వాతంత్ర్యం కాదా?

మన ఆర్థిక విధానంకూడ బ్రిటిషువారి దయాదాక్షిణ్యాలమీద ఆధారపడివుంది. ముఖ్యంగా స్టెర్లింగు నిల్వల మీద అది ఆధారపడివుంది. మన రూపాయికి విలువలేదు. అక్కడ పౌను విలువ పెరిగితే ఇక్కడ రూపాయివిలువ పెరుగుతుంది. అది తగ్గితే యిక్కడ రూపాయివిలువ తగ్గుతుంది. ఈనాడు మనవాణిజ్య వ్యాపారమంతా బ్రిటిషువారి ఇష్టానుసారం సాగిపోతూంది.

'మధ్యే' మార్గం ఆచరణలో బూటకం

సెప్రూ విశాలాంధ్ర విధానం "మధ్యే" మార్గమని, శాంతిని కాపాడుతుందనే ప్రభుత్వంకూడ మన మేధావులలో వుంది. యిదికూడబట్టిమాటలలోనే కాని ఆచరణలో కాదని కమ్యూనిస్టు పార్టీ భావించుతూంది. తాను న్యాయమని నమ్మినదానిని ఆచరించే స్థితి ఈనాడు సెప్రూ ప్రభుత్వానికి లేదు. 20 వేలమంది ఉత్తరకొరియా ఖైదీలను తిరిగి అమెరికా సామ్రాజ్యవాదులకు అప్పగింత పెట్టి ఆ ఖైదీలను చిత్రహింసల పాల్జేశారు జనరల్ తిమ్మయ్య. ఇది అమెరికా సామ్రాజ్యవాదులకు లొంగిపోవటం కాదా? ఇది "మధ్యే మార్గ"పు నీతియేనా? అని అడుగుతున్నాను.

ఈనాడు ప్రపంచంలో యుద్ధాన్ని కోరే దేశమేదయినా వుంటే అది అమెరికాయేనని అందరకు తెలుసు. నీది శాంతిని కోరే దేశమో అందరికి తెలుసు. కాని సెప్రూ కృష్టిలో రెండూ ఒకటిగానే కన్పిస్తున్నాయి. ఇది "మధ్యేమార్గ" మని అనటం సాహసమే!

పాక్-అమెరికా సైనిక సంధి

అలాగే అమెరికా - పాకిస్తాన్ మిలిటరీ ఒడంబడికపై సెప్రూ చెప్పేదేమిటి? ఈ ఒడంబడికవల్ల కలిగే పరిణామాలను సైతికంగా ఎదుర్కొంటామన, నిజమా మనదేనని భారత ప్రజ కోరుతున్నారని "కష్టజీవి" బుర్రకథ చెప్పబడింది. (వి. వి.)

విదేశీ పరిశ్రమలు

జాతిపరం కావాలని గుంటూరు సభలో అశోకమెహతా సూచన

గుంటూరు, ఫిబ్రవరి 22

మొన్న సాయంత్రం ప్రజా సోషలిస్టుపార్టీ ఆధ్వర్యాన గాంధీపార్కులో బహిరంగసభ జరిగింది. అశోకమెహతా ఉపన్యసిస్తూ, విదేశీ పరిశ్రమలను జాతీకరంచేయాలనీ, చేత పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా ప్రజలకు మేలు కలిగించాలనీ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

భూస్వాములు రైతుల్ని భూములు నుండి వెళ్లగొట్టకుండా చట్టం చేయాలన్నారు. దున్నేవారందరికీ భూములు పంచిపెట్టాలని చెప్పారు. ఈ విషయంలో ప్రభుత్వం ఏమీ చేయలేక పోయింది కనుక ప్రజలు ప్రభుత్వ చట్టాలమీద ఆధారపడకుండా మన కార్యోద్యమాన్ని పెంపొందించుకోవాలన్నారు.

ఇకపై యిలా అన్నారు:

"కాంగ్రెసుప్రభుత్వం ప్రజాశ్రేయస్సుకై పనిచేయడంలేదనే కోపంకొద్దీ యింతకన్న అధ్వాన్నమైన వ్యవస్థను ఏర్పరచకూడదు. ప్రమాదంలో మీరు పడరాదు. అక్కడ నియంతృత్వ వ్యవస్థ. అదే యీనాడు చైనా, తూర్పు జర్మనీలలో ఉంది. ఆ వ్యవస్థలో మానవత్వమే నశిస్తుంది. కాశ్మీరు స్వాతంత్ర్యోద్యమం వుంది. 24 వేల మంది కొరియన్ యుద్ధ ఖైదీలు ఎందువల్ల తమ మాతృదేశాలకు వెళ్ళ నిరాకరించారు? అచ్చట ప్రజలకు మానవత్వం ఉండడం వల్లనే గదా!"

తూర్పుజర్మనీ మొదలైన ప్రజాతంత్ర దేశాలపై కూడ యిట్టి ఆరోపణలే చేసి అశోకమెహతా తన ఉపన్యాసాన్ని ముగించారు.

సభకు అరువేల మంది ప్రజలు హాజరయ్యారు.

నిన్న జరిగిన రాష్ట్ర ప్రజాసోషలిస్టుపార్టీ ప్రతినిధుల సమావేశంలో మద్యనిషేధ చట్టాన్ని రద్దుచేయాలని పలువురు ప్రతినిధులు వాదించినట్లు తెలుస్తోంది. రాజధాని సమస్యపై శ్రీ వడిశల్లి వరసింహారావుగారిపాత్ర తీవ్ర విమర్శకు గురైంది.

రాష్ట్ర ప్రజా సోషలిస్టుపార్టీకి అధ్యక్షులుగా శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారు, కార్యదర్శిగా పి. విజి. రాజుగారు ఎన్నుకోబడ్డారు.

అమలాపురం మున్సిపల్ కార్మికుల విజయం

అమలాపురం, ఫిబ్రవరి 20

అమలాపురం మున్సిపల్ కార్మికులు చాలా కాలంగా చేస్తున్న ఆందోళన ఫలితంగా మున్సిపల్ కౌన్సిలువారు కార్మికులకు ఇంటి అద్దె రు. 3/- యిచ్చుటకు, దుస్తులు ఇచ్చుటకు 6 గురు కార్మికులను అదనంగా నియమించుటకు అంగీకరించుతూ ఇటీవల తీర్మానించారు. జీతాలు పెంపుదల రు. 18 నుండి, 16 వరకు పెంపుదల చేసే విషయం వచ్చే సమావేశంలో చర్చించుకోవాలని తెలుస్తోంది.

నర్సాపురం తాలూకాలో కలరా తీవ్రత

పాలకొల్లు, ఫిబ్రవరి 20

ఇచ్చటికి సమీపంలోని లంకల కోడేరు కన్గుబాక గ్రామాలలో కలరా రోజు రోజుకూ తీవ్రరూపం ధరిస్తూంది. లంకల కోడేరు గ్రామంలో హరిజన పేటలో ప్రారంభమైనకలరా ప్రబలం నివసించే ప్రాంతాలకు పాకటం ద్వారా 40 మందికి తగలగా 16 మంది మరణించారు. కన్గుబాక గ్రామంలో జేసేక పారిశ్రామిక పేటలో కలరా కనుక కనుగొని 14 మంది మరణించినట్లు తెలియవచ్చింది. పాలకొల్లు పట్టణంలో కూడా మరణాలు ప్రబలంగా వున్నది. (వి. వి.)

రాజమండ్రి

డాక్టరు గరికిపాటి రాజారావుగారు 12 వ వార్డు ఉప ఎన్నికలలో రాజమండ్రి కౌన్సిల్ సభ్యులుగా నెగ్గిన సందర్భంలో ఆయనకు 14 వ తేదీన రాజమండ్రి పౌరసమితివారు అభినందనోత్సవాన్ని ఏర్పాటుచేశారు. మలంపూరు ప్రముఖులు పిల్మాలి శ్రీ రాజారావుగారు మాట్లాడుతూ పట్టణ పౌరుల సహకారంతోను, ఆర్టిస్టుల సహకారంతోను, ఫోటోగ్రఫీ నిర్మాణానికి కౌన్సిల్ లో పోరాడుతామని వాగ్దానం చేశారు.

రామలేరు-తమ్మిలేరు

పదులకు రిజర్వాయర్లు

నిర్మించి 40 వేలఎకరాల సాగుకుతోడ్పడాలి

మంత్రి సంజీవరెడ్డిగారికి నూజివీడు తాలూకా రైతుసంఘం మెమొరాండం

నూజివీడు, ఫిబ్రవరి 20

ఆంధ్రరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నూజివీడు తాలూకా చక్కపల్లి గ్రామములో జరిగిన నూజివీడు తాలూకా ఇరిగేషన్ మహాసభకు వచ్చిన సందర్భములో తాలూకా రైతుసంఘము యీ క్రింది కోర్కెలతో ఒక మెమొరాండము వారికి సమర్పించింది.

తాలూకాలో ప్రవహించుచున్న తమ్మిలేరు, రాములేరు వాగు ఏరులకు రిజర్వాయరులు కట్టినట్లయితే తాలూకాలో సుమారు 22 గ్రామములలో 40 వేల యెకరాలు సాగు అగునని, అందువలన తాలూకా మిగులు ధాన్యం సంపాదించుకోగలగుటమేగాక, ప్రభుత్వమునకు ఏటా కొల్లేరుమంపు వలన కలుగుతున్న నష్టాలు పోయి ఆదనపు ఆదాయము వచ్చునని, కొల్లేరుమంపు నివారింపబడునని మెమొరాండంలో పేర్కొన్నారు.

తాలూకాలో యిదివరకు విద్యుచ్ఛక్తి విషయములో అంచనాలుచేసిన గ్రామాలకు వెంటనే విద్యుచ్ఛక్తిసరఫరా చేయాలనీ మిగిలిన గ్రామాలకు కూడా వెంటనే ఎస్టిమేట్సు తయారుచేసి విద్యుచ్ఛక్తి సప్లయి చేయించి తాలూకా రైతులకు తోడ్పడాలనీ మాచ్‌ఖండ్ స్కీము అమలు జరగేవరకు అగర విజయవాడ పవరు స్టేషనులో అదనముగా సప్లయి అగుటకు అవకాశమున్న 4 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని అభివృద్ధిచేసి యీ తాలూకాకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయించవలయునని కోరారు.

గత రెండుసంవత్సరాలుగా తాలూకాలో ముఖ్యంగా ఒకటైనపుగాకు అమ్ముడుపోక రైతులు అనేక నష్టకష్టములకు గురియైనారనియు యిటీవలే భారత, రష్యా ప్రభుత్వములకు జరిగిన వ్యాపారపడంబడిక సమకురించి ఆంధ్ర కీలక ప్రాంతములో ఒక పుగాకు కొనుగోలు వ్యాపార కేంద్రాన్ని ఏర్పాటు చేయించవలసిందని కోరారు.

కాని సంజీవరెడ్డిగారు వారి సమాధానంలో పుగాకు విషయంయెత్తలేదు. తమ్మిలేరునుంచి ఒక చిన్న కాల్వమాత్రం తవ్వించుటకు తగు ఏర్పాట్లుమాత్రంచేసెదమనియు, మాచ్‌ఖండ్ స్కీము వచ్చేవరకు విద్యుచ్ఛక్తినివ్వలేమని రైతులు పీపీకట్టాలని తెలియజేశారు. ఈ సమాధానంతో అచ్చటనున్న రైతులందరూ అసంతృప్తి చెందారు.

మారుటూరియం ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలి

ఉపముఖ్యమంత్రికి రాయచోటి రైతుసంఘం విజ్ఞప్తి

రాయచోటి, ఫిబ్రవరి 20

ఆంధ్ర ప్రభుత్వ ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఇచ్చటికి విచ్చేసిన సందర్భంలో నిన్నను తాలూకా రైతుసంఘం తరఫున శ్రీ పెల్లూరి కృష్ణమూర్తి శ్రీ కె. రామరాజుగార్లు మంత్రిగారికి కలుసుకుని ఒక మెమొరాండం సమర్పించారు.

మెమొరాండంలో కిగువ సంగతులు పేర్కొన్నారు.

"ఈ సంవత్సరం కూడ రాయచోటి తాలూకాలో 30 గ్రామాలలో తీవ్రకరవు ఉన్నది. ఇదివరకు మంత్రులకు, అధికారులకు ప్రజల కష్ట పరిస్థితులు ఎన్నమార్లు తెలుపుకొన్నప్పటికీ తగిన శ్రద్ధ వహించలేదు. పైప్రాంతాలలో కరవు పనులు ప్రారంభించవలెను. రైతుల సహాయార్థం అన్ని రకముల అప్పులకు మారటోరియం ప్రకటించవలయును.

తాలూకాలో బహుదానదికి ఆనకట్ట కట్టబడుటవలన 15,000 ఎకరాలు సాగుకాగలదు. రాయవరం ఇకకలనిన్న, పెద్దచెరువుల మరమ్మత్తు చేయించవలెను. రాయవరం, కొండవాండ్లపల్లి బస్సు రూటులో ప్రయాణీకులకు చాల కష్టముగానున్నది కనుక మరొక రెండుబస్సులు ఈరూటులో పెట్టవలెను.

చేనేత, మాదిగీత కార్మికులకు తీవ్ర నోపాధి కల్గించవలెను."

రైతుసంఘం తరఫున శిష్యుల, గున్నికుంట్ల, బుట్టియాధవరం గ్రామ ప్రజలు కూడా తమ తమ కోర్కెలను మహజర్ల ద్వారా మంత్రిగారికి అందజేసారు.

రేపల్లెలో పశువుల ఆసుపత్రి

ఖాయం చేయాలని తాలూకా రైతుసంఘం తీర్మానం

రేపల్లె, ఫిబ్రవరి 20

గుంటూరుజిల్లా రేపల్లె తాలూకా రైతుసంఘ కార్యవర్గ సమావేశం ఇటీవల శ్రీ యలవర్తి సత్యనారాయణగారి అధ్యక్షతన జరిగింది.

తాలూకా రైతు సమస్యలపై సమగ్రంగా చర్చించి తగిన తీర్మానాలు ఆమోదించారు.

జిల్లాలోర్డు ఎన్నికలు మళ్లీ వాయిదా వేయాలనే ప్రభుత్వ ప్రణాళికల పట్ల నిరసనను తెలియజేస్తూ వెంటనే ఎన్నికలు జరపాలని తీర్మానించారు.

రేపలెలో పుట్టు పశువుల ఆసుపత్రిని ఖాయం చేయాలనీ, దానిలో భాగంగా పశు సంతానోత్పత్తి కేంద్రాన్ని స్థాపించాలని కోరారు.

తాలూకాలో 16 గ్రామాలకుమంచి నీటి సౌకర్యం కలిగించాలనీ, ప్రభుత్వం యిచ్చిన తక్కావీ బుణాలలో యీ సంవత్సరం సగం మాత్రమే వసూలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

తాలూకా యిరిగేషన్, యీరాంరైతుల సహకారాలు జరపాలని కూడా తీర్మానించారు.

ధాన్యంధర పెరగకుండా తగుచర్యలు తీసుకోవాలి

రేపల్లె వ్యవసాయ కూలీ సభ తీర్మానం

రేపల్లె, ఫిబ్రవరి 20

గుంటూరుజిల్లా రేపల్లె తాలూకా వ్యవసాయకూలీ సంఘ కార్యవర్గ విస్తృత సమావేశం రుయిటీలు ఇక్కడ జరిగింది.

ఈనాడు వ్యవసాయ కూలీల వెనుక్కొంటున్న వివిధ సమస్యలపై సమగ్రంగా చర్చించి తగిన తీర్మానాలు ఆమోదించారు.

ప్రభుత్వ ఆహారవిధానాన్ని నిరసిస్తూ ధాన్యపుధరను పేదలకు అందుబాటులో వుండేట్లు చూడడానికిగాను ప్రభుత్వం భూస్వాములవద్ద ధాన్యాలెవీలేటుకు సేకరించిలవసరమైన ప్రదేశాలలో చౌకడిపోలు పెట్టడానికి పూనుకోవాలని కోరుతూ కోరారు.

పేదలు సాగుచేస్తున్న బంజరు భూములకు వెంటనే పట్టాలియివ్వాలనీ, సాగుకు లాయక్ అయిన బంజర్లను, భూదానంచేయ ఆక్రమణలలో ఉన్న అన్నిరకాల బంజర్లను కూలు, మళ వివక్షత లేకుండా ఆయాప్రాంతాల పేదలకే యివ్వాలని కోరారు.

వ్యవసాయ కూలీలు తీవ్రమైన అప్పులబాధను గురిఅయ్యారని తెలుపుతూ నిత్యదారిద్ర్యం, నిరుద్యోగాలతో మునిగి తేలుతున్న వీరి అప్పులపై 2 సంవత్సరాలపాటు మారటోరియం ప్రకటించాలని తీర్మానించారు.

వ్యవసాయకూలి సంఘాన్ని బలిష్టం చేయాలనీ, తాలూకాలో 15 వేల సభ్యత్వం చేర్పించాలని నిర్ణయించారు.

ట్రాక్టరు క్రిందపడి బాలుని మరణం

కొప్పూరు, ఫిబ్రవరి 17

నోమ్మేరు జమీందారు శ్రీ రంగారావుగారి ట్రాక్టరు క్రిందపడి 12 సంవత్సరాల బాలుడు నిన్న తలచితికి వెంటనే మరణించాడు. ఇతని తండ్రి ఆకుల గోపయ్యగారు మరణించి వారంరోజులయింది. వీరి కుటుంబం ఈ నిచారంలో ఉండగా ఈ ఘటన జరిగింది. ఈ బాలుని శవాన్ని వెంటనే చేరను పుల్ల లోపించి దహనక్రియలు జరిపించినట్లు తెలుస్తున్నది.

క్రీడారంగం

అఖిలభారత పోటీలకు ఆంధ్రా చాంపియన్లు

విజయవాడ, ఫిబ్రవరి 20

అఖిలభారత ఒలింపిక్ పోటీలకై ఆంధ్రా ఎమెచ్యూర్ వెయిట్ లిఫ్టర్స్ అసోసియేషన్ కార్యవర్గం సమావేశమై యీ క్రిందివారిని పోటీదారులుగా పంపుటకు ఏకగ్రీవంగా తీర్మానించింది.

వెయిట్‌లిఫ్టింగ్: 1. డి. ఆర్ గోపాల్, 2. కె. ఈశ్వరరావు, 3 సి. హెచ్. శేషగిరిరావు, 4 వి.ఎస్ రావు, 5. ఎ. పి. రంగా, 6. బి. కాకేశ్వరరావు, 7. ఆర్. సూర్యనారాయణ, 8. కె సుబ్బారావు, 9. పి జ్వాలారావు, 10. గర్రె వీరరాఘవగుప్త, 11. సి. హెచ్. రామకోటయ్య.

కుస్తీ: పట్టాభిపోటీ: శ్రీ టి. రామారావుగుప్త, కె దంజాసి, ఎ. పి. రంగా.

రేపల్లెలో బాడ్మింటన్ పోటీలు

రేపల్లె, ఫిబ్రవరి 19

రేపల్లెలో జరుగుతున్న అఖిల భారత నేతాజీ మెమోరియల్ బాడ్మింటన్ టోర్నమెంట్సులో ప్రిలిమినరీ బట్టలు ఆటలు పూర్తి అయ్యాయి. నేతాజీ క్లబ్ టీము రేపల్లె తాలూకా గెలుపొందాడు.

నేటినుండి మేజర్ టీముల పోటీ జరుగుతుంది. తిరుచి రాజగోపాల్ టీముతో నేతాజీ క్లబ్ టీము ఆడి ఓడిపోయింది.

శ్రీవిద్యుత్ టీము (హైద్రాబాదు) టీము తెలంగాణా టీముతో ఆడింది హైద్రాబాదుటీము విజయం పొందింది. రేపు ఫైనల్సు జరుగుతాయి. ప్రఖ్యాత అటగాండ్రు శ్రీయుతులు రాజగోపాల్, పిచ్చయ్య, వెంకట్రాయుడు, బుచ్చయ్య, రంగాచారి గార్లు పాల్గొన్నారు.

శ్రీ పైడిరాజు చిత్రావికి బహుమతి

భారత చిత్రకళా ప్రదర్శనలో

విజయవాడ, ఫిబ్రవరి 19

గత మార్చినెలలో న్యూఢిల్లీలో జరిగిన 22 వ అఖిల భారత ఫైన్‌ఆర్ట్సు ప్రదర్శనలో సుప్రసిద్ధ ఆంధ్ర చిత్రకారులు శ్రీ అంట్యాకుల పైడిరాజుగారి వర్ణచిత్రానికి ఉత్తమ బహుమతి వచ్చింది. ఉత్తమ చిత్రంగా మన్నింపబడ్డ పాటిని బహుమతి పడసిన 'సంతకి' అనే పేరి వర్ణచిత్రం లోగడ విశాలాంధ్ర పత్రికలో ముద్రింపబడిన సంగతి పాఠకులకు విదితమే. సోవియటు రష్యా, పోలెండు దేశాలలో ఏర్పాటు చేయబడిన భారత చిత్రకళా ప్రదర్శనలో శ్రీ పైడిరాజుగారి చిత్రాలు మన్ననలను పొందాయి.

మద్య నిషేధం రద్దుచేయాలి

గూడూరు గీతపనివారి అభ్యర్థన

గూడూరు, ఫిబ్రవరి 16

గూడూరు తాలూకాలో 64 గ్రామాలలో గూడూరు 5 మేల కల్లుగీత కార్మిక కుటుంబాలవారు మద్య నిషేధంతోను, ఉపవృత్తిగా ఉన్న మైకా పరిశ్రమకూడా మూత పడుటవలన ఆకలి బాధతో అలమటించుచున్నారని ఇటీవల ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ పి. సుబ్బరాయగారికి ఒక మెమొరాండం యిచ్చుతూ తెలియజేశారు. మద్యనిషేధ చట్టం రద్దుచేసిగీసేవానికే అమ్ముకునే హక్కు యివ్వాలని కూడా అందులో కోరారు.

అగ్నిప్రమాదం

ధూళిపూడి శివారు పేటవారిపాలెంలో

రేపల్లె, ఫిబ్రవరి 17

రేపల్లెతాలూకా ధూళిపూడి శివారు పేటవారిపాలెంలో మొన్న 12 వ తేదీ తగలబడ్డ అగ్నిప్రమాదం సంభవించి 51 గృహాలు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. దీనివల్ల సుమారు 50 వేల రూపాయలు నష్టం సంభవించి దగ్ధమైపోయినట్లు తెలుస్తున్నది. ఈ విషయం తెలియగానే తాలూకా రైతు సంఘ కార్యదర్శి శ్రీ యార్లగడ్డ కోటేశ్వరరావుగారు పేటవారిపాలెం వెళ్ళి ప్రమాదంవల్ల నష్టపోయిన ప్రజలను పరామర్శించి వచ్చారు. ప్రభుత్వ సహాయంకోసం నివేదికలు పెట్టబడ్డాయి.

రేడియో

ఫిబ్రవరి 20 గురువారం

విజయవాడ (257.1 మీటర్లలో)

ఉదయము: 6.55 స్వాగతము; 7.0 (తె. వా); 7.15 మద్రాసు వలె; 7.30 మద్రాసు వలె; 8.0 (ఆం. వా); మధ్యాహ్నము: 12.30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు, 1.0 మద్రాసు వలె; 1.30 గీతమంజరి; 1.40 (హిం. వా); 1.50 (తె. వా); 2.0 మద్రాసు వలె; 2.15 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 4.0 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రము: 5.30 సి. కె సరోజ; 6.0 సంగీత శిక్షణ; 6.15 స్థానిక ప్రకటనలు, వాతావరణము; 6.20 ఎస్. కే: కేణుత్తు; 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 (తె. వా); 7.15 గ్రామస్థుల కార్యక్రమము, గీతావళి; 7.30 డి. కె. పట్టాభ్యాళ్; 7.45 నవీన చాదస్తాలు. సంగీత సర్వాంతర్యామి ప్రసంగము మునిమాణిక్యం నరసింహారావు; 8.0 ఆంధ్రదేశ జానపదగీతాలు; 8.15 ఎస్. వి. రమణమూర్తి, ఎస్. జయార్జునరావు, 8.30 సి. కె సరోజ; 9.0 (ఆం. వా); 9.15 గీతావళి; 9.30 సమాప్తి.

మద్రాసు (బి) (270.8 మీటర్లలో)

ఉదయము: 6.55 స్వాగతము; 7.0 (తె. వా); 7.15 వాతావరణ సూచన, ఉదయగానము; మధ్యాహ్నము: 12.0 కార్మికుల కార్యక్రమము; 12.30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; 1.0 గీతమాలిక; 1.30 (ఆం. వా); 1.40 గీతమంజరి; 1.50 (తె వా); 2.0 తిరువాడ; 2.15 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 4.0 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రము: 5.30 జానపదగీతం; 6.15 కల్లడం సుందరరావు: జేనుత్తు; 6.30 గ్రామస్థుల కార్యక్రమము; 7.0 (తె వా), 7.15 గ్రామస్థుల కార్యక్రమం, గీతావళి; 7.30 ఆంధ్ర శిలాశాస చరిత్రలో ముఖ్యఘట్టములు, ప్రముఖము పల్లంపల్లి సోమశేఖరశర్మ; 7.45 డి వి పట్టాభిరామ్; 8.0 ఆంధ్రదేశ జానపదగీతాలు; 9.30 వయోలిన్; 10.0 శ్రోతలు కోరిన పాటలు; 10.30 సమాప్తి.

హైద్రాబాద్ (414.6 మీటర్లలో)

ఉదయము: 6.55 సుప్రభాత్; 7.0 (తె. వా); 7.15 కె. సావిత్రి; 7.45 భజన్; 8.0 (ఆం. వా); 8.15 (హిం. వా); 8.30 ఖయాల్; 8.45 గీత్, భజన్; మధ్యాహ్నము: 12.30 దాక్రి, గజ్రి, ఠుమ్రి; 12.50 (మ. వా); 1.0 శ్రీ సంసార్; 1.45 ఫీణ; 1.50 (తె. వా); సాయంత్రం: 5.30 ఖయాల్; 5.45 ఘజల్; 6.0 సాహిత్య కార్యక్రమము; 6.30 మెహనాయ్; 6.40 స్థానిక ప్రకటనలు; 6.45 గ్రామ సీమ; 7.0 (తె. వా); 7.15 గ్రామ సీమ; 7.45 (క. వా); 8.0 అన్‌కా జ్ఞాన్ ఖయాల్ హై; 8.15 గీత్; 8.30 ఖయాల్; 9.0 (ఆం. వా); 9.15 (ఉ. వా); 9.30 పెళ్ళిళ్లదుకుక, జాతీయ రచన: పొలకమ్మి కర్మరాజు; 10.30 సమాప్తి.

విజయవాడ మునిసిపాల్టీ నోటీసు

1954 - 55 వ సంవత్సరమునకు విజయవాడ మునిసిపాల్టీలోని మార్కెట్లు, జంతువధ శాల, బండ్ల దొడ్డి, బస్సుస్టాండు, లారీ స్టాండు, సూపరజు ఫారములోని గడ్డి, వర్గీకరించుట అండ్ అప్పర్ బైడ్ మెంటులకు ఫీజు, బస్సుస్టాండు, లారీ స్టాండు, కార్టు స్టాండులలో చెత్త ప్రోగుచేయుట కూలి, కృష్ణానదిలో పెరిగిన వడుగుట పీలూరు ఎం. హెచ్. రోడ్డుపై నున్న చింతచెట్లు నుండి కాయలు ప్రోగుచేయుట, ఫీజు వసూలుచేయు హక్కులకు కమీషనరు గారిచే ది 5-3-1954 తేదీ శుక్రవారం ఉదయం No. 11 గల మొదటి పాటలు పూర్తి యగువరకు రోజూ మునిసిపల్ ఆఫీసులో వేలం చేయబడును.

1954-55 సంవత్సరమునకు మునిసిపల్ జనరల్ స్టోర్సు స్టేషనరీ, అచ్చు పనులు, పిల్లర పత్తులు

"ఇండో-చైనాలో యుద్ధవిరమణకు కృషిచేయడం అత్యావసరం"

భారత ప్రధాని నెహ్రూ అభ్యర్థన

జాతీయ అంతర్జాతీయ సమస్యలపై ప్రజాసభలో సమీక్ష

న్యూఢిల్లీ ఫిబ్రవరి 22

ఇండో-చైనాలో జరుగుతున్న యుద్ధాన్ని వెంటనే ఆపుచేసేందుకు, దానికి సంబంధించిన అన్ని రాజ్యాల వారు కృషిసలపాలని నేడు భారతప్రధాని నెహ్రూ పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగం పైజరిగిన చర్చసందర్భంలో ప్రసంగిస్తూ విజ్ఞప్తిచేశారు.

ప్రధాని విజ్ఞప్తికి సభలోని అన్ని పక్షాలవారు తమహృన్నిశ్చయాలను తెలియజేశారు.

రాష్ట్రపతి ప్రసంగానికి అభినందనలను తెలుపుతూ ప్రతిపాదించబడిన తీర్మానంపై నాలుగురోజులుగా ప్రజాసభలో జరుగుతున్న చర్చలో ప్రధాని నెహ్రూ నేడు సోయం కల్పించుకొని ఇలా సూట్లాడారు:

జెనీవాలో ఏప్రిల్ 26 న తేదీన జరగబోతున్న అగ్రరాజ్యాల సమావేశంలో కొరియా, ఇండో-చైనాసమస్యలు చర్చకు రాబోతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించడానికి తీవ్రమయిన కృషి త్వరలోనే జరుగబోతుండగా ఇరా ఇండో-చైనాలో యుద్ధం కొనసాగడం చాలా దారుణం అనిపించుకొంటుంది.

నేను ఈ సమస్యను పరిష్కరించేందుకు ఒక మార్గాన్ని సూచించబోవడం లేదు. అంతేగాదు; ఇలాంటిసమస్యలో జోక్యం కల్పించుకోవాలనే ఉద్దేశ్యం ఇండియాకులేదుకూడా. అయితే రెండు మాసాల తరువాత జెనీవాలో జరుగనున్న అగ్రరాజ్యాల సమావేశం తుదివిమర్శనాన్ని గురించి చర్చించుకున్నది గాబట్టి ఏదో ఒక రకమైన యుద్ధవిరమణ జరగాలని మాత్రమే అన్ని పార్టీలకు విజ్ఞప్తి చేయడానికి నేను సంసిద్ధపడుతున్నాను. ఇక ఎవరి హక్కులు ఎంతవరకన్న వాదోపవాదాలను ప్రారంభించితే దానికి అంతమంటూ ఉండదు.

అందువలన యుద్ధవిరమణకు దానికి సంబంధించిన రాజ్యాన్నీ కృషి సలపాలని విన్నవించడమే అభ్యర్థించుతున్నా. ఈ సందర్భంలో సఫలకారంతా నన్ను బలపరచగలరని ఆశించుతున్నా.

బెర్లిన్ సమావేశం

ఏప్రిల్ 26 న తేదీన జెనీవాలో జరగనున్న కాలపు అగ్రరాజ్యాల సమావేశాన్ని ప్రస్తావించి నెహ్రూ ఇలా అన్నారు:

ఆ సమావేశ కార్యక్రమానికి వైజాగ్ ప్రభుత్వం ఆమోదించుతుందని నేను అనుకుంటున్నా. ఎందువల్లనంటే ఈ సమస్యతో దానికి సన్నిహితసంబంధం ఉంది. అందువల్ల వైజాగ్ పాల్గొనడం కూడా అవసరమే. కొరియాసమస్య విషయం ఏమి జరిగినప్పటికీ అక్కడ యుద్ధం ఆగిపోయింది. ఇది చాలా గొప్ప విషయం. దురదృష్టవశాత్తూ ఇండో-చైనాలోయుద్ధం ఆగకపోవడమటుంచి, ఇంకా ఉధృతరూపంలో సాగుతోంది.

బెర్లిన్ సమావేశాన్నిగురించి ప్రధాని నెహ్రూ ప్రస్తావించి అది అన్ని విధాలుగా "ఆశాభంగం" కలిగించినదన్నారు. అయితే జెనీవాలో సమావేశం జరగడానికి నిర్ణయించడాన్ని అందరూ హర్షించదగిన విషయమన్నారు. బెర్లిన్ సమావేశం ఆశించిన ఫలితాన్ని సాధించలేకపోయినప్పటికీ, అసలు సమావేశం జరగడం, విభిన్న దృక్పథాలను గురించి పరస్పరం చర్చించుకోవడం గణనీయమైన విషయంగా పరిగణించ తప్పనన్నారు.

ఆసియా సమస్యల్లో ఇండియా శ్రద్ధ

నెహ్రూ తన ప్రసంగాన్ని కొనసాగించుతూ ఇంకా ఇలా అన్నారు:

ప్రపంచంలో జరిగే సంఘటనల ఫలితాలు తప్పనిసరిగా ఇండియాపై బడతాయి. అందువల్లనే ఇండియా ప్రపంచసమస్యలపై అత్యంత శ్రద్ధను తీసుకొంటున్నది. అలాగే ఆసియాలోని భాగంగా ఇండియా ఆసియా సమస్యలను గురించి ప్రత్యేక శ్రద్ధతీసుకొంటున్నది. అనేక కారణాలవల ఆఫ్రికా విషయమై కూడా ఇండియా ఆసక్తి చూపుతున్నది. ఆఫ్రికాలో తగిన సంఖ్యలో భారతీయులు ఉంటుండంవల్లనేగాక అక్కడ నేడు త్వరితగతిని పెంపొందుతున్న జాతీయ ఉద్యమాలను, స్వాతంత్ర్య పోరాటాలను అణచివేయడానికి కొందరు యత్నించుతున్నారు. అయితే సమస్యల పరిష్కారం కాకపోవడం, ముఖ్యంగా [illegible] పరిష్కారం ఉద్రిక్తతలూ జరగడం ఉద్రిక్తతలూ జరగడానికి పైన కూడా నూరు సంవత్సరాలు [illegible] ప్రస్తావించి ఇలా అన్నారు:

ఇటీవలనే టర్కీకి, పాకిస్తాన్‌కు మధ్య ఒక ఒడంబడిక జరిగినదన్న వినయం సభవారికి తెలిసినదే. దీని తరువాత అమెరికా-పాకిస్తాన్ పైన ఒడంబడిక జరుగుతుందని తెలుస్తున్నది. పాకిస్తాన్ తీసుకొన్న ఈ చర్య చాల పొరపాటు చర్య. ఈ చర్య ప్రపంచ ఆసియా భద్రతలకు తోడ్పడకపోగా ప్రమాదాన్ని జేయగలుగుతుంది. ప్రపంచ ఉద్రిక్తతను తగ్గించకపోగా ఈ చర్య మరింత హెచ్చించగలదు.

రెండు సంవత్సరాలుగా భారత-పాకిస్తాన్ సంబంధాలు విశేష వైషమ్యాల బారినుండి విముక్తి కావాలని ప్రయత్నించాయి. ఉద్దేశ్యం ఏమైనప్పటికీ యూరప్‌నుండికాని అమెరికా నుండి తిరిగి వైజాగ్ కావడంవల్ల ఆసియా నిరాశ్రయ పడకుండా నుల్లించడమే కాగలదు.

ప్రతిపక్షాల సహకారానికి విజ్ఞప్తి

కాశ్మీర్ రాజ్యాంగసభ నిర్ణయాలను గురించి నెహ్రూ ప్రస్తావించి తమ రాజ్యాంగాన్ని నిర్ణయించుకొని పూర్తి హక్కు జమ్మూ-కాశ్మీర్ ప్రజలకు గలదన్నారు. ఆ నిర్ణయాలను కాలదన్నుతుని పాకిస్తాన్ విదేశాంగమంత్రి కోరడంలో అర్థంలేదన్నారు. కాశ్మీర్ సమస్యను ఐ. రా. సు. నుండి ఉపసంహరించుకోవాలన్న విజ్ఞప్తిని నెహ్రూ తిరస్కరించారు.

కొరియా ఖైదీల సమస్యపై భారత ప్రభుత్వ విధానాన్ని వివరించుతూ నేడున్న పరిస్థితులలో అంతకన్నా చేసేదేమి లేదన్నారు. భారత కాపుదల సైన్యాన్ని అందరు ప్రశంసిన విషయాన్ని వేనోళ్లాడారు.

రాష్ట్రపతి ప్రసంగంపై జరిగినచర్చ సందర్భంలో సభ్యులు ప్రస్తావించిన అంశాలను గురించి మాట్లాడుతూ ప్రధాని నెహ్రూ ఇండియాపెడుస్తూంటున్న సమాత్తర సమస్యల పరిష్కారంలో ప్రభుత్వంతో సహకరించవలసిందిగా ప్రతిపక్షాలకు విజ్ఞప్తిచేశారు. ప్రతిపక్షాలవారు తమ దృక్పథాలతో ప్రభుత్వాన్ని విమర్శించినప్పటికీ భారత ప్రజల శ్రేయస్సుదృష్ట్యా సహకార సహకారంతో కృషి చేయాలని కోరారు.

మనదేశ ఆర్థిక వ్యవస్థపై సామ్రాజ్యవాద ప్రాబల్యం

తొలగనిదే మనదేశానికి ముక్తిలేదని, ప్రజాసభలో రావి నారాయణరెడ్డిగారి ఉద్ఘాటన

[విశాలాంధ్ర విలేఖరి]

న్యూఢిల్లీ ఫిబ్రవరి 22

మనదేశంపై బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పెత్తనాన్ని, మన రైతాంగంపై భూస్వామ్య వర్గాల ప్రాబల్యాన్ని ఛేదించనిదే మన ఆర్థికవిధానం చక్కబడే అవకాశం లేదని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ రావి నారాయణరెడ్డి నేడు ప్రజాసభలో ప్రసంగిస్తూ స్పష్టంచేశారు.

రాష్ట్రపతి ప్రసంగంపై నేడు తిరిగి చర్చ ప్రారంభమైంది.

తెలంగాణా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ నారాయణరెడ్డిగారు మాట్లాడుతూ కమ్యూనిస్టుపార్టీపై నిషేధశాసనంగా కాంగ్రెసు సభ్యుడు సిన్హా చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. మధురలో కమ్యూనిస్టుపార్టీ మహాసభ జరిగిన సందర్భంలో కేంద్ర కమిటీ సభ్యులకు ఒక రహస్య సర్క్యులర్ అందజేయబడినదని, అందులో రాజ్యవ్యవస్థద్వారా ప్రభుత్వాన్ని స్వాధీనం చేసుకోవడం కమ్యూనిస్టుపార్టీ ధ్యేయమని ఉపదేశించబడిందని సభ్యులారా సిన్హా ఆరోపించారు.

శ్రీ నారాయణరెడ్డిగారు ప్రసంగిస్తూ ఇలాంటి ఆధారరహితమైన ఆరోపణలు చేయడం సభ్యులారా సిన్హా! ఒక ఫ్యాషన్ అయినదని విచారించారు. కేంద్ర కమిటీ సభ్యుడుగా వున్న తనకే ఎరుకలేని ఈ సర్క్యులర్ ఒకటి ఉన్నదని ఉదహరించడం ఘోరమైన విషయమన్నారు. విదేశ సామ్రాజ్యవాదుల సహాయంతో ఈ దేశంలో జరిపేస్తున్న డెమోక్రాటిక్ రీసర్జెన్సీ సొసైటీ ప్రకటించిన ఫోర్జరీ పత్రంలో ఇది ఒక భాగమేనని శ్రీ రెడ్డిగారు స్పష్టంచేశారు. కమ్యూనిస్టు నాయకుడు శ్రీ అజయఘోష్ ఈ ఆరోపణలను ఖండించిన తరువాత కూడా సిన్హా తిరిగి తమ పట్టులో బట్టించడం సిగ్గుచేటని రెడ్డిగారు ఖండించారు. అలాంటి నీచపు ఆరోపణలు కాంగ్రెసు పార్టీ ప్రతిష్ఠనేగాక ఈ సభవారి ప్రతిష్ఠను కూడా తగ్గించగలదన్నారు.

డాక్టర్ జస్టిస్ సూర్య (స్వతంత్ర) మాట్లాడుతూ కాంగ్రెసుపార్టీ కేవలం అవకాశవాద పార్టీగా మారిపోయి, తమకాన్ని మధ్య యుగాల పరిస్థితికి తీసుకొని పోతున్నదని విమర్శించారు.

పుణే పోత్తుదాస్ టాండన్ (కాంగ్రెసు) మాట్లాడుతూ మధ్యభారత సందర్భంలో కాంగ్రెసు సూచన సమ్మతులను ప్రోత్సహించడాన్ని నిరసించారు.

డాక్టర్ కృష్ణస్వామి, నందలాల్ శర్మ, డాక్టర్ కట్టూగార్లు మాట్లాడిన తరువాత అభివందన తీర్మానం వోటుకు పెట్టబడి ఆమోదించబడింది.

బెంగుళూరులో సోవియట్ కళాకారుల ప్రదర్శనాలు

బెంగుళూరు, ఫిబ్రవరి 22

సోవియట్ కళాకారులు బెంగుళూరు పురపాలకమండలిలో సైనికుల మన్నలు, పురప్రముఖుల సమక్షాన వృత్తి [illegible] ప్రదర్శనాలు చేశారు.

జిల్లాబోర్డు సవరణ బిల్లుపై చర్చ

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన మంత్రి: నిజం చెప్పాలి.

త్రిక్రిష్ణ: అవును. నిజంచెప్పాను. ఆ విషయం చెప్పాలనే చెప్పాను. మేమేం అన్నింటిలోనూ రాకపోయినా తాగడ రాష్ట్ర ముద్రలకూ, మంచాయితీ ప్రెసిడెంట్లకూ పట్టిన గతి రుచ్చపరిపాలనకు కారకులైన పాత జిల్లాబోర్డులకూ పడుతుంది. అనుభవంలో తెలుసుకున్న ప్రజలు వారి స్థానంలో తమకు విశ్వాసం గల కొత్తవారిని ఎన్నుకుంటారు. అని గమనించి, ప్రజలనుండి ఎన్నికంటే అదిపోయి అవసరమైన నిర్ణయాలు చేయబడ్డవి నా మనవి.

స్థానిక స్వపరిపాలనలోనం జరిగిన జాతీయోద్యమంలో పాల్గొని అప్పుడు ఆంధ్రకేసరి అని పేరుపొందిన ప్రకాశం పంతులుగారు తాను ప్రధాన మంత్రిగా వుండి తన అధికారాన్ని ఆ హక్కులనే తుండిని పెట్టి నిర్ణయాలకు బాధ్యులు కావద్దని నేను విజ్ఞప్తి చేస్తున్నా. అలాంటి నిర్ణయాలకు దిగితే ఆ హక్కుల్ని పోరాడి త్యాగంతో సాధించిన ప్రజలు ఆ ప్రయత్నాలకు కొనసాగనీయరని ప్రతిఘటిస్తారని హెచ్చరిస్తున్నాను.

అలాగే పంచాయితీబోర్డుహక్కులు కుదించబడుకున్నాయి.

తర్వాత ఖండవల్లి కృష్ణారావుగారు మాట్లాడుతూ యిలా అన్నారు:

దశాబ్దాలనుంచి చేస్తున్న ఆందోళన ఫలితంగా జిల్లా, మండలాలకు బోర్డులు ఏర్పడినాయి అనివార్యంగా వచ్చిన యిలాంటి సూత్రాలు రద్దుచేయుటకు పూనుకొనుట మంచిదికాదు. పరోక్ష వోటు హక్కును కాలదన్నుటకు పూనుకొనుట రాజ్యాంగాన్ని కాలదన్నుటలో అవుతుంది. 500 కు మించిన జనాభాగల గ్రామాలలో ఎన్నికలలో మండలబోర్డు లేశ్వరచారిని ఎన్నుకొంటారు. స్థానిక సంస్థల అభివృద్ధి ప్రభుత్వానికి యిష్టం లేదన్నమాట. ఈ విధంగా వుండటం మూలాన దేశం నుండుకు పోదు.

శ్రీ సుబ్బారెడ్డిగారు తమవారు, తమపార్టీవారు చెప్పిన ప్రాజెక్టులు కట్టించుట జరుగుతుంది.

కేంద్రీకృత ప్రజాస్వామ్య అధికారం పోయి అధికారులు చెప్పినట్లు ప్రజలు చేయటం జరుగుతుంటేగాని మీ ప్రజాస్వామ్యసిద్ధాంతంలో కేంద్రీకృత ప్రజాస్వామ్యం లేదు. డబ్బు లేదని తిమ్మారెడ్డిగారు తెలియచేస్తున్నారు. దీనికి బాధ్యులెవరు అంటే పెత్తనాలు రావలసింది చూసుకొనక, పనులన్నీ చేసుకొనక పోవటంవలన, రావలసిన పెత్తనాలు రావటంలేదు.

శ్రీ లక్ష్మీనారాయణరెడ్డిగారి అధ్యక్షత

యీ సందర్భంలో శ్రీ లక్ష్మీనారాయణరెడ్డిగారు అధ్యక్ష స్థానంలో కూర్చుచున్నారు.

శ్రీ కృష్ణారావుగారు తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఇలా అన్నారు:

ఆ విధమైన కారణం రద్దుచేయుటకు చూపబడిన కారణంకాదు. అస్సాంలో పరోక్షవోటు హక్కు తీసుకొని రాకలయనని ప్రకటన చేస్తూంటే, ఆంధ్రలో అంతకన్న అభ్యాన్నమయిన పరిస్థితులున్నాయనని నేను ప్రశ్నించుతున్నాను. ప్రత్యేకాధికారులు యీ మధ్య వచ్చినారు. వీరొచ్చిన తర్వాత నూతన విద్యావిధానాన్ని చాలా ఖచ్చితంగా అమలు పరచుతున్నారు. యీ స్కీము వల్ల నిర్వహణాన్యాయ పెరిగి పోతుంది. ప్రజాప్రతినిధులంటే యీ స్కీమును అమలు పరచ పూనుకొనేవారుకారు. నియంతృత్వ అధికారులంటే తప్ప యిలాంటి చట్టాలు అమలు జరుగవని యిలాంటి అధికారులను నియమించారు. ఈ ప్రత్యేకాధికారులను యిలాగే వుంచితే ప్రజాపురోగతికరమైన పనులు మూలపడుతాయని భావించుచున్నాను అందుకని బిల్లును వ్యతిరేకించ కోరుచున్నాను.

ప్రజాస్వామ్యానికి తిలోదకాలు

శ్రీ ఎం. వి. సుబ్బారెడ్డి (పోలవరం) మాట్లాడుతూ ఇలా అన్నారు:

ప్రజాస్వామికరూపాలకే తుదిమాత్ర వర్గం తిలోదకా లిచ్చినదానని యీ బిల్లునుబట్టి చూస్తే అభిప్రాయం కలుగుతుంది.

జమీందారీ విధానాన్ని రద్దు చేసుకుంటే రాజ్యాంగ చట్టం ఒప్పుకోదంటారు.

ప్రజల ప్రాథమిక సూత్రాలకు భంగం కలిగించే యిలాంటి చట్టాలు తీసుకొనుటకు రాజ్యాంగ చట్టం అడ్డురాదనుని ప్రశ్నించుతున్నాను.

జిల్లాబోర్డులు హక్కులు ఎక్కువ చేసి, సంపూర్ణమైన అధికారాలు ఇచ్చి కలెక్టర్ల చేతిలోనుండి సర్వయాధికారాలు తొలగించి నిర్వహణ హక్కులు మాత్రమే కలెక్టర్లకు యివ్వవలెనని నా అభిప్రాయం.

జిల్లా కలెక్టర్లు నేరుగా కేంద్ర ప్రభుత్వం క్రిందనే ఉంటారు. రాష్ట్ర ప్రభుత్వాలు అలాంటివారిని అదుపులో పెట్టుకోలేవు. ప్రజా ప్రతినిధులకట్లు అలాంటి అధికారులు చాలా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారు. అలాంటివారి క్రింద జిల్లాబోర్డులను పెట్టుట ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని ప్రభుత్వంపై చార్జిమోపుతున్నాను.

పెత్తందార్లను గ్రామ పంచాయితీలలో తీసుకొని వచ్చుటకు బహిరంగ ఓటింగు విధానాన్ని అమలు పరచినారు. రహస్య ఓటింగువిధానంద్వారా ఎన్నికలు జరుపుట సమంజసంగా వుంటుంది.

మంత్రి జోక్యం

శ్రీ తిమ్మారెడ్డి: పరోక్షజనుల ఓటింగును రద్దుచేయుట అన్యాయమనే ధోరణిలో సభ్యుల వుపన్యాసాలు వున్నాయి. అందువల్ల కొద్దిగా వివరించితే బాగుంటుంది.

అనేక కారణములవల్ల పరోక్షజన ఓటింగ్ పద్ధతిపై పంచాయితీల యొక్క జనపుట అలక్ష్యమవుతుందనీ; అందువల్ల ప్రజలనుకొన్నటుంటి పరోక్షజన హక్కులను రద్దుపరచుట కాదని చెప్తున్నాను.

శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుగారు యీ బిల్లులో అలాంటి భావముంది అని చదివి వినిపించారు.

ప్రజాశం: మంత్రిగారు ప్రభుత్వానికి అలాంటి అభిప్రాయం లేదని వివరించారు. కాబట్టి అలాంటి అనుమానం పెట్టుకోవద్దని కోరుచున్నాను.

శ్రీ జాగిరెడ్డి: పరోక్షవోటింగ్ జరిగినప్పుడేగా ఎన్నికలు జరగేది?

దానికి శ్రీ ప్రకాశంగారు పాత జనాభా సరళ యిచ్చారు.

అధ్యక్షత వహించిన టి. లక్ష్మీనారాయణరెడ్డిగారు మంత్రిగారు తన అంత్య ఉపన్యాసంలో తన అభిప్రాయం వెలిబుచ్చ కచ్చు కాబట్టి, సభ్యుల అభిప్రాయాలు తెలుపుటకు అవకాశం కలిగించ కోరుచున్నాను అన్నారు.

శ్రీ సుబ్బారెడ్డిగారు తన ప్రసంగాన్ని కొనసాగించుతూ రహస్య ఓటింగు పద్ధతిపై, పరోక్షజన ఓటింగు ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలు జరపించాలని కోరుచున్నాను అన్నారు.

టీచర్లకు యిచ్చే రు. 49 లు కూడా రెండు మూడు నెలలకు డబ్బు లేదనే సాకుతో జీతాలు యిచ్చుట అలక్ష్యం జరుగుతుంది.

యీ బిల్లును సెలెక్టు కమిటీకి పంపి, ప్రతిపక్షానికి ప్రాతినిధ్యం అవకాశం యిచ్చి ఈ బిల్లును పునఃపరిశీలన చేయాలని కోరుచున్నాను అన్నారు.

కాంగ్రెసు సభ్యుని విమర్శ

శ్రీ కృష్ణమూర్తి రావుగారు ప్రసంగిస్తూ కాల్కులేక అధ్యక్షా, అని సంబోధించి ఇలా అన్నారు:

యీ బిల్లుతో విపరీత వాతావరణాన్ని సృష్టించటానికి ప్రతిపక్షానికి అవకాశం దొరుకుతున్నది.

చంద్రమౌళిగారు పంచాయితీబోర్డుల చట్టం తయారు చేసినప్పుడు జిల్లాబోర్డులు రద్దుచేసినారనే అపవాదు తన మీదకు రాకుండా యితరులమీద పడటానికి తయారు చేసినారా అని అనుమానం వేస్తుంది.

ఈ నాడు జిల్లాబోర్డులకున్న హక్కులు ఆదాయం పరిమితమై, గ్రామాలకు సేవచేయడానికి కూడా శక్తిహీనమవుతూ వున్నాయి. ఎలిమెంటరీ విద్యాలయాలు మాత్రమే జిల్లాబోర్డులు చేతుల్లో వున్నాయి.

అనేక గ్రామాల్లో పంచాయితీబోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. ఎన్నికలకు మేమెన్నటికి భయపడము.

విద్యావిధానం పూర్తిగా విద్యాధికారుల చేతుల్లోపెట్టి, జిల్లాబోర్డులకు అందులో పెత్తనం లేకుండా చేస్తే విద్యావిధానం బాగుపడుతుంది.

పరోక్షపు యెన్నికలద్వారా కానవచ్చే సభ్యులు తటస్థులతో, నిమ్నత్తి ప్రాతినిధ్యం ద్వారా ఒక సులభోర్డుకు నియమిస్తే బాగుంటుందని నా అభిప్రాయం. పరోక్షజన ఓటు హక్కు పెట్టేల్లా బోర్డుల ఎన్నికలు జరుపుట అసాధ్యమనే వాక్యాన్ని తీసివేస్తే బాగుంటుంది అని అంటున్నాను.

ఉపాధ్యాయుల కరగండ్లు

తర్వాత శ్రీ వేమయ్యగారు మాట్లాడుతూ ఇలా అన్నారు:

జిల్లాబోర్డులు రద్దుచేసిన తర్వాత ఏదో చేస్తామని చెప్పేడానికన్నా ఫలానిది చేస్తామని చెప్పమని కోరుచున్నాను.

ఉపాధ్యాయులను 24 గంటలలో నాలుగుచోట్లకు బదిలీచేయడం జరుగుతుంది. ఆ అడ్డర్లను రద్దుచేయించుకొనుటకు అధికారులచుట్టూ, బోర్డు చుట్టూ తిరిగే ఉపాధ్యాయులు అనేక కష్టాలకు గురవుతున్నారు.

విద్యాధికారులమధ్య, జిల్లాబోర్డుమధ్య, యీద్వంద్వ ప్రభుత్వాలమధ్య వుపాధ్యాయులు నలిగి పోతున్నారు.

ఆరుపక్షాల్లో యీనాడు కనిపించకపోతలసిన అవసరముందులు తరిగిరాలు కూడాలేవు. అలాంటివి సమస్యలు చేయించుటకు మంత్రిగారు పూనుకోవలెను.

యీ మధ్య ధార్మికులయిన ప్రజలు డబ్బు యివ్వటం మానాలన, ప్రభుత్వం కొంత యిచ్చి కూడాలన్న అభివృద్ధి అవుతున్నాయి. అయితే యీజనిలోర్లు సక్రమంగా, తొందరగా పనిచేయించుకోవటం మూలాన, కాంట్రాక్టుల అన్యాయాల మూలాన పనులు న్యాయంగా జరుగుటలేదు.

నెల్లూరు జిల్లాలో రాపూరు తాలూకాలో మలేరియా అలవెన్సు యిచ్చుటలేదు. దాటిని తొందరగా యిప్పించటానికి పూనుకోవలయునని కోరుచున్నాను.

లోపభూయిష్ట పరిపాలన

అంతట స్పీకరు శ్రీ వెంకటరామయ్యగారు అధ్యక్షస్థానాన్ని అలంకరించారు.

శ్రీ సిద్ధన్న గౌడు ప్రసంగిస్తూ ఇలా అన్నారు.

జిల్లాబోర్డుల టరం ముగిసిపోయే తరుణంలో ఈబిల్లును తెచ్చుట చాలా విచారకరము. కనీసం జనవరి ఆఖరులోపున తీసుకొనిరాకలసింది. సవరణల ద్వారా బిల్లును పాడుగించుకొనుట ప్రజాస్వామికమా అని, ప్రజాస్వామికానికి అనుగుణంగా పాలకవర్గం ప్రవర్తిస్తుందా అని ప్రశ్నించుతున్నాను.

మన దురదృష్టవశాత్తు రాష్ట్ర పరిపాలనలోనుండి పంచాయితీ పరిపాలన తరచు లోపభూయిష్టంగా జరుగుతుంది.

లోగడ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు కొంత పరీక్షలుండేవి. కాని యీనాడు ట్రయినింగ్, విద్యార్హతలు, అనుభవం ఎలాంటివి అవసరం లేకుండానే ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా వేస్తున్నారు.

సవరణలు

అంతట స్పీకరు ఈబిల్లుకు సభ్యుల సవరణలు ప్రతిపాదించవలసిందని కోరారు.

శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ జిల్లాబోర్డు ప్రత్యేకాధికారుల పదవీకాలమితిని 1954 మే 30 వ తేదీ తరకు మాత్రమే పొడిగించాలని సవరణ ప్రతిపాదించారు.

శ్రీ బసవారెడ్డి శంకరయ్యగారు ఆ సవరణను 1954 ఏప్రిల్ అని సూచించారు. శ్రీ పండరూడి పరశురామయ్యగారు 1954 జూలై 1 వ తేదీ అని సవరించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు 1954 మార్చి 30 అని ఒకటి మే 1 అని ఒకటి మొత్తం రెండు సవరణలు పెట్టారు.

శ్రీ మోటూరు హనుమంతరావుగారు కూడా 1954 మార్చి 31, జూన్ 30 తేదీలను సూచిస్తూ రెండుసవరణలు ప్రతిపాదించారు.

శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డిగారు 1954 జూలై 31 అని శ్రీ ఎం. వి. సుబ్బారెడ్డిగారు 1954 సెప్టెంబరు 30 అని సవరణలు పెట్టారు.

బిల్లును సెలెక్టుకమిటీకి పంపాలనే సూచనను స్పీకరు త్రోసిపుచ్చారు.

నియామావళిపై చర్చ

బిల్లు ప్రథమపఠన పూర్తి అయినట్లు స్పీకరు ప్రకటించగానే సంపదాయాలకు సంబంధించిన కొంతచర్చ జరిగింది.

ప్రతిపక్ష నాయకులు శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు ప్రసంగిస్తూ ఇప్పుడు సాధారణ చర్చ ముగియలేదని, అందుకని సవరణలకు అవకాశం యివ్వాలని కోరారు.

పంచాయితీ ఎన్నికలకు శంకరరెడ్డిగారు చిత్తరువున సీట్లు పెట్టారు.

ఎన్నికలంటే మాకు భయంలేదు. సంవత్సరం వ్యవధి వుండగా? ఈ ఏడాది కమ్యూనిస్టుపార్టీ వారు ప్రచారం చేసుకొని అన్ని జిల్లాబోర్డులను గెలుచుకో వచ్చుగదా? వారు మరి ఎందుకు సిద్ధంగాలేదు. వారికి లేని ప్రజాభీతి మాకు వుండదు. ప్రజలంటే మాకు భయమని మీరంటున్నారు. భయపడేవాళ్లం నిరంకుశంగా ఎలావుంటాం.

అంతటిలో సభ రేపు మధ్యాహ్నం 2-30 గంటలకు వాయిదా పడింది.



ప్రకటన

కృష్ణాజిల్లా నందిగామ తాలూకా గోళ్లమూడి కాపురస్తులు బత్తెన చిన అప్పయ్యగారి కుమార్తె సత్యనారాయణ కాళ్లయింటు రాజాత్మజుడు 10 సం. రములు క్రిందట వివాహము చేసుకొని రెండు సంవత్సరములు కరకు అమెరికా కాపురం చేసి పుట్టింటికి పుత్రుడు నిమిత్తము వచ్చియున్నాడనీ, పార్వతి కాపే ఒక కుమార్తె కలిగినదనీ, అమెరికా యిప్పుడు రెండుసంవత్సరములకరకున్న గలదనీ, రెండు సంవత్సరములనుండి సదరు సత్యనారాయణ కాళ్లయింటును తీసుకొని వెళ్లగ ఆమెరికా కాపురముచేయుటకు ఒక స్త్రీ దగ్గరకు తీసి రెండుసం రములు అమెరికాకు నందిగామలో కాపురము చేయుమా దుర్వార్తులకు లోనైదానినీ, కాళ్లయింటు వివాహాలు మందుగున్నా, దరిమిలాగున్నా, అమెరికా భూమిని, సామానును కొనిపెట్టుటకు సత్యనారాయణకున్నూ, యీయన తండ్రినీ, రు 3000 లు entrust చేయబడినవన్నీ, అసామ్యతో యింతవరకు భూమినిగాని సామానునుగాని కొని యుండలేదనీ, ఆ కారకు సామ్యను సత్యనారాయణ యీయన తండ్రి చిన అప్పయ్యగారలు యిక్కడలనియున్నారనీ, గత మనోవర్తిని, యావజ్జీవ మనోవర్తిని కాళ్లయింటుకు ఏర్పాటు చేయవలసియున్నారనీ, కుమార్తె పోషణ, వివాహాదిఖర్చులకూడ ఏర్పాటుచేయవలసియున్నారనీ, పీటివిమయమై కాళ్లయింటు, తండ్రి, కుమారునకు రిజస్ట్రేషనోటీసులు యిప్పించి యున్నదనీ, పై విధంగా నోటీసు యిప్పించేసరికి తెల్సుకొని తండ్రి కుమార్తె తమ జాబితాలుంటు కుటుంబము కాలూ కుటుంబాలు, యింటిస్థలము, నొడ్డెగుయి రాలను లాలూచీగాను ప్రతిఫలశూన్యముగాను యితరులపేర కొన్ని కాగితములను సృష్టించుటకు ప్రయత్నించుచున్నట్లు, కాళ్లయింటుకు తెలియకచ్చిన దన్నీ, అట్టి అన్యాక్రాంతములు చెల్లరనీ, కాయింటు కుటుంబాస్థులను ఎవరు విక్రయము పొందగూడదనీ, అట్లు విక్రయమును పొందేటందుకు అని చెల్లరనీ, కాళ్లయింటును, ఆమె కుమార్తెను Bind చేయవలనీ, యిందు మూలముగా తెలియజేయడమైనది.

జాయింటు కుటుంబ ఆస్థుల వివరం

నందిగామ తాలూకా గోళ్లమూడి గ్రామములోని రీ సర్వే 20/3 లు యం 1 47 ట్లు. రీ సర్వే 21/3 లు యం 2. 28 ట్లు, రీ సర్వే 192/2 లు యం 5. 20 ట్లు. యం 5 శెట్లు నివేశస్థలం అరుగులోని యిల్లు, యం 31 ట్లు నివేశ స్థలం.

ఆరికెపూడి రామనాథం చౌదరి
అడ్వకేటు. విజయవాడ 22.2.54.

మనదేశ ఆర్థిక వ్యవస్థపై సామ్రాజ్యవాద ప్రాబల్యం

తొలగనిదే మనదేశానికి ముక్తిలేదని, ప్రజాసభలో రావి నారాయణరెడ్డిగారి ఉద్ఘాటన

[విశాలాంధ్ర విలేఖరి]

న్యూఢిల్లీ ఫిబ్రవరి 22

మనదేశంపై బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పెత్తనాన్ని, మన రైతాంగంపై భూస్వామ్య వర్గాల ప్రాబల్యాన్ని ఛేదించనిదే మన ఆర్థికవిధానం చక్కబడే అవకాశం లేదని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ రావి నారాయణరెడ్డి నేడు ప్రజాసభలో ప్రసంగిస్తూ స్పష్టంచేశారు.

రాష్ట్రపతి ప్రసంగంపై నేడు తిరిగి చర్చ ప్రారంభమైంది.

తెలంగాణా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ నారాయణరెడ్డిగారు మాట్లాడుతూ కమ్యూనిస్టుపార్టీపై నిషేధశాసనంగా కాంగ్రెసు సభ్యుడు సిన్హా చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. మధురలో కమ్యూనిస్టుపార్టీ మహాసభ జరిగిన సందర్భంలో కేంద్ర కమిటీ సభ్యులకు ఒక రహస్య సర్క్యులర్ అందజేయబడినదనీ, అందులో రాజ్యవ్యవస్థద్వారా ప్రభుత్వాన్ని స్వాధీనం చేసుకోవడం కమ్యూనిస్టుపార్టీ ధ్యేయమని ఉపదేశించబడిందని సభ్యులారా సిన్హా ఆరోపించారు.

శ్రీ నారాయణరెడ్డిగారు ప్రసంగిస్తూ ఇలాంటి ఆధారరహితమైన ఆరోపణలు చేయడం సభ్యులారా సిన్హా! ఒక ఫ్యాషన్ అయినదని విచారించారు. కేంద్ర కమిటీ సభ్యుడుగా వున్న తనకే ఎరుకలేని ఈ సర్క్యులర్ ఒకటి ఉన్నదని ఉదహరించడం ఘోరమైన విషయమన్నారు. విదేశ సామ్రాజ్యవాదుల సహాయంతో ఈ దేశంలో జరిపేస్తున్న డెమోక్రాటిక్